ప్రజా
రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 01 సంచిక -324 పేజీలు - 08 వెల - 06/- బుధవారం 26 ఫిబ్రవరి 2025

2లో

అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం

దాడిలో ముగ్గురు మృతి...ఇద్దరికి తీవ్ర గాయాలు

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సీఎం, డిప్యూటీ సీఎం

మృతుల కుటుంబాలకు పదిలక్షల పరిహారం

ఏపీ ఫైబర్ నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

ఏపీ ఫైబర్ నెట్ లో కీలక పరిణామాలు

చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా

ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ బదిలీ

తాజాగా కొత్త ఎండీని నియమించిన ప్రభుత్వం

2లో

మండలిలో మాటల యుద్ధం

గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో వైకాపా విమర్శలు

తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

2లో

ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం..



గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంలో సిఎం చంద్రబాబు

- వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నాం
- సకాలంలో పెన్షన్లు, జీతాలు చెల్లిస్తున్నాం
- త్వరలోనే డీఎస్సీ కూడా నిర్వహిస్తాం
- మే నెల నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తాం
- అన్నదాత కింద 3 విడతల్లో రైతులకు రూ.20 వేలు
- వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ. 20 వేలు
- వచ్చే విద్యా సంవత్సరంలోగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) ఎన్ని సమస్యలున్నా మేనిఫెస్టోలో పొందుపరిచిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. సూపర్ 6 పథకాల అమలుపై శాసనసభలో షెడ్యూల్ విడుదల చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. మిగతాది 2లో...

కూటమి ప్రజల కోసం ఏర్పడింది...
ప్రజల కోసమే పనిచేస్తుంది

గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు

గవర్నర్ అంటే అంత లెక్కలేనితనమా?: పవన్ కల్యాణ్

ఏపీ అసెంబ్లీ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం

తీవ్ర నిరసనలు తెలిపిన వైసీపీ సభ్యులు

నేడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ

వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన పవన్ కల్యాణ్

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజున గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైసీపీ సభ్యులు వ్యవహరించిన తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై నేడు అసెంబ్లీలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవన్ ప్రసంగిస్తూ...

జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులపై సుప్రీం విచారణ

జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు ముందస్తు బెయిల్ మంజూరు

దేశం దాటి పోవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు

2లో

జనసేనలో చేరిన తిరుపతి, ఒంగోలు వైసీపీ కార్పొరేటర్లు

సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన జనసేనాని పవన్ కల్యాణ్

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) వైసీపీకి భారీ ఎదురుదెబ్బలు తగిలాయి. ఒంగోలు, తిరుపతి నగరపాలక సంస్థలకు చెందిన వైసీపీ కార్పొరేటర్లు నేడు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. ఒంగోలుకు చెందిన 20 మంది కార్పొరేటర్లు బాలినేని శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో పవన్ చేతుల మీదుగా జనసేన కండువాలు కప్పుకున్నారు. మిగతాది 2లో...

శ్రీ మహానందీశ్వరస్వామి వారి దేవస్థానము - మహానంది - నంద్యాల జిల్లా
2025 మహా శివరాత్రి బ్రహ్మోత్సవముల ఆహ్వానము

2025-మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవములు తేది:24.02.2025 నుండి 01.03.2025 వరకు అత్యంత వైభవముగా జరుగును.

కార్యక్రమము వివరములు

తేది: & వారము	ఉదయం	సాయంత్రం	రాత్రి
24-02-2025 సోమ వారం		ధ్వజారోహణం	మయూర వాహన సేవ
25-02-2025 మంగళ వారము	సూర్యప్రభ వాహన సేవ		సింహ వాహన సేవ
26-02-2025 బుధ వారము	రావణ వాహన సేవ		నంది వాహన సేవ
మహాశివరాత్రి :	రాత్రి గం.10:00ల నుండి లింగోద్భవ కాల మహారుద్రాభిషేకము రాత్రి గం.3:00ల నుండి శ్రీ స్వామి వార్ల కళ్యాణ మహోత్సవము		
27-02-2025 గురు వారం	శేష వాహన సేవ		పుష్ప పల్లకి సేవ
28-02-2025 శుక్ర వారం	అశ్వ వాహన సేవ	రథోత్సవము	పుష్పశయనోత్సవము
01-03-2025 శని వారం	మహాపూర్ణాహుతి & నాగబలి పూజ	త్రిశూల స్నానము ధ్వజ అవరోహణం	తెప్పోత్సవం

కావున భక్తులు లక్షలాదిగా తరలి వచ్చి శివరాత్రి బ్రహ్మోత్సవములను ప్రత్యక్షముగా వీక్షించి సకల ఐశ్వర్యములను పొందగలరని కోరుచున్నాము. మరియు దేవస్థానము నందు నిర్మించబోవు వసతి గదులు, కాటేజీలు నిర్మించుటకు మరియు దేవస్థానము నందలి నిత్యాన్నదాన పథకమునకుగాను మహోన్నత మహారాజ పోషకులు రూ.1,00,116/- మహారాజ పోషకులు రూ.51,116/-, రాజ పోషకులు రూ.25,116/-, పోషకులు రూ.5,116/- విరాళములుగా చెల్లించి శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా కోరుచున్నాము.

ఎన్. శ్రీనివాస రెడ్డి
కార్యనిర్వహణాధికారి

ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రతి హామీని తప్పకుండా అమలు చేసి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. తల్లికి వందనం సహా.. అనేక పథకాల అమలును ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. తల్లికి వందనం పథకం అమలు వ్యవహారంపై మాట్లాడిన సీఎం.. ఈ పథకాన్ని మే నెలలో అమలు చేస్తామని చెప్పారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా.. పథకాన్ని అమలు చేస్తామన్నారు. మే నెలలో ఈ పథకం డబ్బులు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని చెప్పారు. రైతుకు భరోసా కల్పించే విషయంలో తాము చెప్పినట్లుగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్నారు సీఎం. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా కేంద్రం ఇచ్చే కిసాన్ సమ్మాన్ నిధి యోజన రూ. 6000, రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.14 వేలు కలిపి మొత్తం రూ. 20వేలు ఇస్తామన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రతిదీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి మరోసారి ఉద్ఘాటించారు. ఇక దివ్యాంగులకు రూ. 3 వేల నుంచి రూ. 6 వేలు పింఛను పెంచామన్నారు. సాధారణ పింఛన్‌ను రూ. 3 వేల నుంచి 4 వేలకు పెంచామన్నారు. రూ. 33 వేల కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం పింఛన్లు ఇచ్చే దేశంలోనే ఏకైక కార్యక్రమం ఇది అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్ని కష్టాలు ఉన్నా గవర్నమెంట్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అందరికీ సమయానికి జీతాలు ఇస్తున్నామని, ఈ విషయాన్ని గర్వంగా చెబుతున్నామని సీఎం చెప్పారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక.. అన్న క్యాంటీన్లు మూసేశారని.. ఇప్పుడు తాము తిరిగి ప్రారంభించామన్నారు. పేదలకు దీపం కార్యక్రమం ద్వారా 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఆ హామీని అమలు చేస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఈ పథకం ద్వారా 93 లక్షల మందికి దీపం 2 అందుతోందన్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి డీఎస్సీ సెలక్షన్ పూర్తి చేసి బడులు తెరుస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఇక మత్స్యకారులకు సైతం అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. మత్స్యకారులకు రూ. 20 వేలు ఇస్తామన్నారు. ప్రతి సంవత్సరం వారికి హాలిడే ఇస్తామని.. ఆ హాలిడే కంటే ముందుగానే ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామన్నారు. వైకాపా హయాంలో జరిగిన సభ కౌరవ సభ. కౌరవసభను గౌరవసభ చేశాకే అసెంబ్లీలో అడుగుపెడతానని శపథం చేశా. గౌరవసభను అవమానించే పార్టీ ఇవాళ అసెంబ్లీలో లేకుండా పోయింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తాననడం ఎప్పుడూ చూడలేదు. సంప్రదాయాలను మరిచి ప్రతిపక్ష హోదా ఇవ్వాలనడం సమంజసమా? ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సింది మేం కాదు.. ప్రజలు. నిన్న వైకాపా నేతలు కేవలం 11 నిమిషాలే సభలో ఉన్నారని గుర్తు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తాం అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మేం కలిసి పోటీ చేయలేదు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయాలనే లక్ష్యంతోనే కలిసి పోటీ చేశాం. వైకాపా పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైంది. డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం. రాష్ట్రవృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా అందరికీ అమలు చేస్తాం. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా గత ప్రభుత్వం వాడేసింది. జల్‌జీవన్ కోసం రూ.80వేల కోట్లు కావాల్సి ఉంటే.. గత ప్రభుత్వం కేవలం రూ.20వేల కోట్లు అడిగింది. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తాం గత ప్రభుత్వంలో రంగుల పిచ్చి ఎక్కువయ్యింది.. సర్వే రాళ్లపైనా బొమ్మలు వేసుకున్నారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే మా లక్ష్యం. ఇళ్లు లేని పేదలకు ఐదేళ్లలో ఇళ్లు నిర్మిస్తాం. గ్రామీణ పేదలకు 3 సెంట్ల ఇంటి స్థలం ఇస్తాం. ఉగాది రోజున పీ–4 విధానాన్ని ఆవిష్కరిస్తాం. 20లక్షల ఉద్యోగాల కల్పన మా ప్రభుత్వ బాధ్యత. రూ.6.50లక్షల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ పూర్తి చేశాం. తాజా పెట్టుబడుల ద్వారా 5లక్షల ఉద్యోగాలు వస్తాయి. నిరుద్యోగులకు నెలకు రూ.3వేలు భృతి ఇస్తాం'అని సీఎం బాబు ప్రకటించారు.

మండలిలో మాటల యుద్ధం

గవర్నర్‌కు ధన్యవాద తీర్మానంలో

వైకాపా విమర్శలు

తిప్పికొట్టిన మంత్రి లోకేశ్

స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం... రైల్వే జోన్ తెచ్చుకున్నాం: మంత్రి లోకేశ్

శాసనమండలిలో వైసీపీ సభ్యుల వ్యాఖ్యలకు మంత్రి లోకేశ్ సమాధానం

రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి బేషరతుగా మద్దతు ఇస్తున్నామన్న మంత్రి

అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించామని వెల్లడి

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

ఏపీ శాసనమండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చలో భాగంగా కూటమి, వైసీపీ ఎమ్మెల్సీల మధ్య రగడ చోటు చేసుకుంది. వాడీ వేడీ చర్చ జరగింది. అధికార పార్టీ తీరును ఎమ్మెల్సీ వదురు కళ్యాణి ఎండగట్టారు. హామీలు ఇచ్చి అమలు చేయలేదని, వలంటీర్లను తొలగించారని, ఇష్టం వచ్చినట్లుగా విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అలాగే ఉద్యోగాల కల్పన అంశంపై మండలిలో వైసీపీ.. టీడీపీ మధ్య మాటల యుద్ధం నడిచింది. గవర్నర్ ప్రసంగం అంశంలో తెలుగు.. ఇంగ్లీష్‌లో ప్రచురణల మధ్య తేడా ఉంది అంటూ గందరగోళం నెలకొంది. ప్రజలను ఇబ్బంది పెడుతూ సుపరిపాలన అని చెప్పడం కూటమి ప్రభుత్వానికి ఎంత వరకు సమంజసమని వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ కల్యాణి ప్రశ్నించారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని మండిపడ్డారు. నాలుగు లక్షల మంది ఉద్యోగాలు కల్పించామని స్పష్టంగా గవర్నర్ ప్రసంగంలో ఉందని వైసీపీ ఎమ్మెల్సీ అన్నారు.

దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. 'మేము ఉద్యోగాలు ఇచ్చామని ఎక్కడా చెప్పలేదు.. ఉద్యోగ అవకాశాలు కల్పించామనే చెప్పాం.. నియమించామని చెప్పలేదు' అని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు వాస్తవాలు మాట్లాడాలన్నారు. వాకౌట్ చేయొద్దని.. అన్నింటిపైనా చర్చిద్దామని తెలిపారు. ఇంగ్లీష్ మీడియం కావాలని అంటారు... మళ్ళీ ఇంగ్లీష్‌లో చెప్తే ఇబ్బంది అంటారని మంత్రి అన్నారు. గవర్నర్ ప్రసంగం తెలుగు అనువాదంలో తేడా ఉందని.. తప్పుంటే మార్చుకుంటామని చెప్పండి అని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీ ఎంపీలపై ఆధారపడి ఉందంటూ వైసీపీ ఎమ్మెల్సీ చేసిన వ్యాఖ్యలను మంత్రి లోకేష్ తప్పుబట్టారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రానికి మద్దతు తెలిపామని స్పష్టం చేశారు. కేంద్రం మెడలు వంచి నిధులు తీసుకొస్తామని ఆనాడు పులివెందుల ఎమ్మెల్యే అన్నారని.. ఏమైందని అని ప్రశ్నించారు. ఐదేళ్లలో రాష్ట్రానికి చేసిందేంటి అని వైసీపీని నిలదీశారు. ఆనాడు రాష్టాన్ని కాపాడాలని ప్రధాని మోదీని చంద్రబాబు, పవన్ కోరారని.. దానిలో భాగంగా ఇప్పుడు రైల్వేజోన్‌ను తీసుకొచ్చామని.. పోలవరం నిధులు, అమరావతికి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీఏ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం ఏపీకి చాలా చాలా అవసరమన్నారు. ఎలాంటి కండిషన్లు పెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రయోజనాలకు కోసం టీడీపీ, జనసేన చేరామని.. అన్‌కండిషనల్‌గా మద్దతు తెలుపుతామన్నారు. ఐదేళ్లలో వైసీపీ తీసుకురాని నిధులను.. తొమ్మిది నెలలో రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. అలాగే వైసీపీ నేతలకు కూడా మంత్రి స్టాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు. ఎవరైతే చట్టాలను ఉల్లంఘించి టీడీపీ నేతలు, కార్యకర్తలపై దాడి చేశారో వారిని వదిలే ప్రసక్తే లేదని.. మార్క్ మై వర్డ్స్ అంటూ హెచ్చరించారు. ఏపీ శాసనమండలిలో ఇంగ్లీష్ మీడియంపై రగడ చోటు చేసుకుంది. ఇంగ్లీష్ మీడియం లేకుండా సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఎలా వస్తాయని వైసీపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించగా.. హోంమంత్రి అనిత ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. వైసీపీ సభ్యులు తెలుగును అవమానిస్తున్నారని మండిపడ్డారు. తెలుగు మీడియంలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత స్థానానికి వెళ్లారని.. ఆ విషయం వైసీపీ ఎమ్మెల్సీలకు తెలియదా అంటూ మండిపడ్డారు. వెంటనే వైసీపీ సభ్యులు తమ మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు మంత్రులు గొట్టిపాటి, డోలా బాలవీరాంజనీయ స్వామి,తదతరులు కూడా వైసిపి అతస్యాల ప్రచారాన్ని ఖండించారు. అయితే మంత్రులు పదేపదే లేచి అడ్డుకోవడంపై ఛైర్మన్ మోషెన్ రాజు అభ్యంరతం వ్యక్తం చేశారు.

అన్నమయ్య జిల్లాలో ఏనుగుల బీభత్సం

దాడిలో ముగ్గురు మృతి...ఇద్దరికి తీవ్ర గాయాలు

మదనపల్లె, ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

అన్నమయ్య జిల్లాలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. ఓబులవారిపల్లె మండలం గుండాలకోన వద్ద భక్తులపై దాడి చేశాయి. ఈ ఘటనలో ముగ్గురు భక్తులు మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది. శివరాత్రిని పురస్కరించుకుని వై.కోటకు చెందిన భక్తులు ఆలయానికి నడుచుకుని వెళ్తుండగా వారిపై ఏనుగులు దాడి చేశాయి. మృతులను వంకాయల దినేష్, తుపాకుల మణమ్మ, చంగల్ రాయుడుగా గుర్తించారు. ఏనుగుల దాడిలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడటంపై సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సీఎం ప్రకటించారు. ఏనుగుల దాడి ఘటనపై డిప్యూటీ సీఎం, అటవీశాఖ మంత్రి పవన్‌కల్యాణ్ స్పందించారు. ముగ్గురు చనిపోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు రూ.10లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.5లక్షల పరిహారం ప్రకటించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే శ్రీధర్‌ను వై.కోటకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. అసెంబ్లీ నుంచి హుటాహుటిన అక్కడికి వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించాలన్నారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని అటవీశాఖ అధికారులను పవన్ ఆదేశించారు.

ఏపీ ఫైబర్ నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

ఏపీ ఫైబర్ నెట్ లో కీలక పరిణామాలు

చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా

ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ బదిలీ

తాజాగా కొత్త ఎండీని నియమించిన ప్రభుత్వం

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

ఏపీ ఫైబర్ నెట్ లో నిన్న కీలక పరిణామాలు చోటుచేసుకోవడం తెలిసిందే. ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేయడం, ఫైబర్ నెట్ ఎండీ దినేశ్ కుమార్ ను రాష్ట్ర ప్రభుత్వం జీఏడీకి బదిలీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ నేపథ్యంలో, కూటమి ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ కొత్త ఎండీగా ఐఏఎస్ అధికారి ప్రవీణ్ ఆదిత్యను నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వ హయాంలో ఫైబర్ నెట్ లో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో, కూటమి ప్రభుత్వం వాటిపై దృష్టి సారించింది. అదే సమయంలో... ఫైబర్ నెట్ లో చైర్మన్, ఎండీ మధ్య విభేదాల వ్యవహారం కూడా ప్రభుత్వాన్ని అసహనానికి గురిచేసింది. దీనికి సంబంధించిన నివేదిక సీఎం చంద్రబాబు వద్దకు చేరిన కొద్ది సమయంలోనే ఫైబర్ నెట్ చైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేయడం, ఎండీ పదవి నుంచి దినేశ్ కుమార్ ను తప్పించడం చకచకా జరిగిపోయాయి.

జనసేనలో చేరిన తిరుపతి, ఒంగోలు వైసీపీ కార్పొరేటర్లు

వారికి పవన్ జనసేన పార్టీలోకి సాదర స్వాగతం పలికారు.

ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ లో గతంలో వైసీపీకి 43 మంది సభ్యుల బలం ఉంటే... ఇప్పుడది నాలుగుకి పడిపోయింది. ఇంతకుముందే మేయర్, డిప్యూటీ మేయర్ సహా 19 మంది కార్పొరేటర్లు జనసేనలో చేరారు. ఇప్పుడు మరో 20 మంది జనసేనలోకి రావడంతో ఒంగోలు కార్పొరేషన్ లో వైసీపీ ఉనికి నామమాత్రంనే ఉంది. ఇవాళ జరిగిన కార్యక్రమంలో బాలినేని శ్రీనివాసరెడ్డి తనయుడు బాలినేని ప్రణీత్ కూడా జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఇక, తిరుపతి జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు నేతృత్వంలో తిరుపతి కార్పొరేటర్లు కూడా పెద్ద సంఖ్యలో జనసేన పార్టీలోకి వచ్చారు. వారికి పవన్ కల్యాణ్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

ఏపీ సీఎం చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంలపై దాడి కేసులపై సుప్రీంకోర్టులో ఈరోజు విచారణ జరిగింది. వైసీపీ నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాశ్ సహా 20 మంది దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై సుప్రీం విచారించింది. వీరందరికీ సుప్రీం ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని, దేశం విడిచి వెళ్లవద్దని రమేశ్, అవినాశ్ లను ఆదేశించింది. వాదనల సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... నిందితులు మూడేళ్లుగా ముందస్తు బెయిల్ కానీ, బెయిల్ కానీ కోరలేదని... ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో తమ తప్పు బయట పడుతుందనే ఉద్దేశంతోనే కోర్టును ఆశ్రయించారని చెప్పారు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు ఇంటిపై దాడి చేయడమే కాక, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారని తెలిపారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అవినాశ్ ప్రధాన సూత్రధారి, పాత్రధారి అని చెప్పారు. అవినాశ్ దర్యాప్తుకు సహకరించడం లేదని తెలిపారు.

ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మూడేళ్లుగా దర్యాప్తు చేయకుండా తాత్సారం చేశారని... తద్వారా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ను ఉల్లంఘించారని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు చేశారని... అయితే, ఇందులో కల్పించుకోవడానికి తమకు ఎలాంటి కారణాలు కనిపించడం లేదని చెప్పింది. నిందితులకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ... దర్యాప్తుకు సహకరించాలని ఆదేశించింది.

కూటమి ప్రజల కోసం ఏర్పడింది... ప్రజల కోసమే పనిచేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

గౌరవ గవర్నర్ గారు ప్రసంగిస్తుంటే వైసీపీ నేతలు దారుణంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఇలాంటి నేతలను ఇన్ని సంవత్సరాలుగా చంద్రబాబునాయుడు గారు ఎలా తట్టుకుని నిలబడగలిగారా? అని నిన్నటి ఘటన తర్వాత నాకనిపించింది అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారికి హ్యాట్సాఫ్.. అలాంటి వారిని ఎదుర్కోవాలంటే ఎంతో ధైర్యం, తెగువ ఉండాలి. నిన్న సభలో గొడవ చేసిన వైసీపీ నేతలు... గవర్నర్ గారు సుప్రీంకోర్టు జడ్జిగా ఉన్నప్పుడు ఆయన కళ్లలోకి చూడగలిగేవారా? చట్టాలు చేయాల్సిన వారే ఉల్లంఘిస్తే ఎలా?

2024 ఎన్నికల తర్వాత మొదటి అసెంబ్లీ సమావేశంలోనే వైసీపీ నాయకులకు తగిన గౌరవం ఇవ్వాలని సీఎం గారు అందరికీ చెప్పారు. అదే బాధ్యతతో మేం మెలుగుతున్నాం. భవిష్యత్తులోనూ ఇదే ప్రజాస్వామ్య స్ఫూర్తిని నింపుకుని సభలో హుందాతనం ప్రదర్శిస్తాం. నిన్న సభలో వైసీపీ చేసిన రాద్ధాంతానికి గవర్నర్ గారు ఇబ్బందిపడి ఉంటే ఆయనకు ప్రభుత్వం తరఫున మనస్ఫూర్తిగా క్షమాపణలు చెబుతున్నాను" అని పవన్ పేర్కొన్నారు .వైసీపీ పాలనలో ఏపీ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఏపీ అసెంబ్లీలో వైసీపీ సభ్యుల తీరు చూస్తే పాలసీ టెర్రరిజం గుర్తుకు వచ్చిందని పవన్ కల్యాణ్ విమర్శించారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు డిగ్నిటీని మెయింటెయిన్ చేయాలని రూల్ బుక్‌లో కూడా రాసి ఉందని పవన్ కల్యాణ్ తెలిపారు.అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే చర్చలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగానికి జనసేన పార్టీ తరపున, వ్యక్తిగతంగా తన తరపున ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఇలాంటి సెషన్‌లు ఎప్పుడూ చూడలేదు... గొడవ ఎలా ఉంటుందో ఇప్పుడు చూడటమేనని పవన్ కల్యాణ్ అన్నారు. గతంలో గవర్నర్ ఈఎస్ఎల్ నర్సింహన్ ఉన్నప్పుడు తెలంగాణ అంశంలో ఇలాంటి గొడవ చూశానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. అసలు అసెంబ్లీలో ఇలా ప్రవర్తించవచ్చా అని తనకు అనిపిస్తోందని అన్నారు. వైసిపి సభ్యులే ఈ రూల్‌ను బ్రేక్ చేస్తే ప్రజలకు ఏం చెబుతామని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అసెంబ్లీలో గొడవలు జరిగితే కేసులు ఎందుకు పెట్టరని మంత్రి మనోహర్‌ను అడిగానని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఇక్కడ సభ్యులపై కేసులు పెట్టడం లేదంటే అన్ని విషయాలు మాట్లాడే స్వేచ్ఛ ఇచ్చారనే కదా అని పవన్ కల్యాణ్ చెప్పారు. నిన్న వైసీపీ సభ్యులు గవర్నర్‌పై చేసిన గొడవ మంచిది కాదని అన్నారు. సుప్రీంకోర్టు జస్టిస్‌గా ఆయన ఉన్నప్పుడు ధైర్యం చేయగలరా, కళ్లల్లో చూడగలరా అని పవన్ కల్యాణ్ నిలదీశారు. నిన్న మీడియా ప్రతినిధులు తనను అడిగారు... వైసీపీ అనేది గొడవలకు పర్యాయపదమని విమర్శించారు. నిన్న అసెంబ్లీలో గొడవ జరిగిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఇన్నేళ్లు వైసీపీ నేతలను తట్టుకొని నిలబడటం చూస్తే ఆయనకు హ్యాట్సాప్ చెప్పాలని పవన్ కల్యాణ్ అన్నారు. నిన్న వారి గొడవ చూస్తే ఎప్పుడైతే పేపర్లు విసిరేసి అక్కడికి వచ్చారో వివేకానంద రెడ్డి హత్య గుర్తుకువచ్చింది, ప్రజావేదిక, 200 ఆలయాల కూల్చివేతలు గుర్తుకువచ్చాయి, డాక్టర్ సుధాకర్ చనిపోవడం, జంగారెడ్డిగూడెం కల్తీసారా మరణాలు గుర్తుకువచ్చాయని పవన్ కల్యాణ్ చెప్పారు. పత్రికాధిపతులపై దాడులు, టీడీపీ నేతలపై జరిగిన దాడులు, 53రోజులు చంద్రబాబును జైల్లో పెట్టిన విధానం గుర్తుకు వచ్చింది, అమరావతి రైతులును పెట్టిన హింస గుర్తుకువచ్చిందని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీశైలంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కర్నూలు రేంజ్ డీఐజీ, జిల్లా ఇంచార్జి ఎస్పీ

నంద్యాల క్రైం, ఫిబ్రవరి 25, (రిపబ్లిక్ న్యూస్): శ్రీశైలంలో జరుగుచున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన భద్రత చర్యలను మంగళవారం నంద్యాల జిల్లా ఇన్చార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ పరిశీలించారు. శ్రీశైలం దేవస్థానంలోని క్యూ లైన్లు, గుడి పరిసరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్‌ను పరిశీలించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల భద్రత చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రామాంజి నాయక్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ఉన్నారు.

ప్రేమ వివాహం చేసుకున్నాం..
ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి

కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్): : ప్రేమ వివాహం చేసుకున్నాం ప్రాణహాని ఉంది రక్షణ కల్పించాలని కర్నూలు జిల్లా మామిడాలపాడు గ్రామానికి చెందిన సుమన్, పొలకల గ్రామానికి చెందిన భారతి సోమవారం హైదరాబాదులో పోలీసులను కోరారు. హైదరాబాద్ ఆర్య సమాజ్ లో ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం వారు ఓ వీడియో విడుదల చేశారు. తమ కుటుంబ సభ్యుల నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలంటూ కర్నూల్ జిల్లా ఎస్పీని విక్రాంత్ పాటిల్ ను కోరారు. తాము 9ఏళ్లుగా ప్రేమించుకుని వివాహం చేసుకున్నట్లు తెలిపారు. కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూల్ తాలూకా పోలీస్ లు ఆశ్రమం కల్పించారు.

శాసన మండలి ఓటు హక్కు వినియోగం కొరకు శెలవు ప్రకటించాలి.- ఆప్టా

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్): ఫిబ్రవరి 27వ తేదీన కృష్ణా -గుంటూరు జిల్లాల మరియు ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ MLC ఎన్నికలు, ఉత్తరాంధ్ర ,శ్రీకాకుళం,విజయనగరం, విశాఖపట్టణం ఉమ్మడి జిల్లాలు) ఉపాధ్యాయ MLC ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఓటర్లందరికీ ప్రత్యేక సెలవు మంజూరు చేసినప్పటికీ ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయ సిబ్బంది మొత్తానికి ఓటు ఉన్న సందర్భంలో , అలాగే ఏకోపాధ్యాయ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఓటు ఉన్న సందర్భంలో ఈ పాఠశాలలన్నింటికీ డెప్యూటేషన్ ఏర్పాటు సాధ్యం కాని పరిస్థితి నెలకొనివుంది. కావున ఒక పాఠశాలలో సిబ్బంది మొత్తానికి ఓటు ఉన్నపుడు ఆయా పాఠశాలలకు సెలవు ప్రకటించవలెనని ఆప్టా పక్షాన రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారికి , విద్యా శాఖ అధికారులకు ఆంధ్ర ప్రదేశ్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ జి ఎస్ గణపతి రావు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్ రావు లేఖ ద్వారా ప్రాతినిథ్యం చేయటం జరిగింది. సెలవు ప్రకటించని పక్షం లో ఓటింగ్ శాతం తగ్గి ఫలితాల పై ప్రభావం చూపించే అవకాశం వుంది. కాబట్టి ఈ విషయం యందు తగు నిర్ణయం తీసుకోవాలని వారు రాష్ట్ర ఎన్నికల అధికారికి కుడా ప్రాతినిథ్యం చేయటం జరిగింది.

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ ఐపీ సేవల ప్రారంభం

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25(రిపబ్లిక్ న్యూస్) కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ లో ఈ రోజు ఐపి సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చాయని అన్నారు.

1. స్టేట్ కేన్సర్ ఇన్స్టిట్యూట్ కు అత్యంత ఖరీదైన వైద్య పరికరాలు వచ్చాయి. మరికొన్ని త్వరలో రానున్నాయి. ఇప్పటికే సుమారు రూ.36 కోట్ల విలువైన లీనియర్ యాక్సిలరేటరీ, రూ.7 కోట్ల విలువైన సీటీ సిములేటర్ పరికరాలు చేరుకున్నాయి. ఇంత ఖరీదైన, అత్యాధునిక పరికరాలు రాష్ట్రంలోని ఏ ఇతర ప్రభుత్వాసుపత్రుల్లోనూ లేవని అన్నారు.
2. అత్యవసర క్యాన్సర్ వైద్య విభాగపు సేవలు, ప్రస్తుతానికి గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి నుంచి జరుగుతాయని అన్నారు.
3. లీనియర్ అక్లరేటర్ పరికరము రోగుల వైద్యసేవల కోసం అందుబాటులోకి రావడానికి ఏ ఈ ఆర్ బి

అనుమతులు లభించవలసి ఉంది త్వరలో రావచ్చు అని తెలిపారు.

4. స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి లో ప్రస్తుతానికి అందుబాటులో లేవని సేవలు మరియు పరీక్షలు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలోనే జరుగుతాయి అన్నారు.
5. రోగులకు సేవలు అందించటానికి మేము ముందుంటామని అన్నారు. క్యాన్సర్ సర్జరీలకు దశలవారీగా వైద్య సేవలు ప్రారంభిస్తామంటున్నారు.
6. త్వరలో ఆసుపత్రికి సిమెన్స్ కంపెనీకి సంబంధించిన అత్యాధునిక (CT Scanning

Machine) CT - సిటి స్కానింగ్ మిషన్ అందుబాటులోకి వస్తున్నదని అన్నారు. 7.దీని ద్వారా పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి కర్నూల్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డా.చిట్టి నరసమ్మ, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా.సి.ఎస్.కె.ప్రకాష్, సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డా.హేమనలిని, మరియు క్యాన్సర్ విభాగపు వైద్యులు, డా.ఉమామహేశ్వర్ రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాలు
అన్ని విభాగాల హెచ్వోడీ సమీక్ష సమావేశం

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25(రిపబ్లిక్ న్యూస్) కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్ లో వివిధ విభాగాల %ుణం% తో ఐవిఆర్ఎస్, ఎన్టీఆర్ వైద్య సేవ మరియు ఈ హాస్పటల్, పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.

ఎన్టీఆర్ వైద్య సేవ:
ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్యసేవకు సంబంధించిన ఇంప్లిమెంటేషన్ ప్రాపర్ జరిగేటట్టు చూసుకోవాలని సంబంధించిన హెచ్వోడిలకు ఆదేశించారు.
ఆసుపత్రిలోని ఈ హాస్పిటల్ లో ఇంప్లిమెంటేషన్ పలు విభాగాలలో ఓపి మరియు డిశ్చార్జ్ మాడ్యూల్ ఇంప్రూవ్మెంట్ చేయాలన్నారు.
ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ఐవిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన సిస్టంలోని ఆరు అంశాలపైన సమీక్ష జరిపి తగు సూచనలను ఇవ్వడం జరిగింది అని అన్నారు ముఖ్యంగా వైద్యులు మరియు వైద్య సిబ్బంది పేషంట్స్ అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో సమయపాలన ఉండాలని ఎల్లవేళలా వారికి పేషంట్స్ కు అందుబాటులో ఉండి రోగులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హెచ్ ఓ డి లకు ఆదేశించడం జరిగినది.
నూతనంగా వచ్చే హౌస్ సర్జన్లకు ఎఫ్ఆర్ఎస్, డ్రెస్ కోడ్, ఐడి కార్డ్ ప్రాపర్ గా అటెండెన్స్ మైంటైన్ అయ్యేలా చూసుకోవాలని సంబంధించిన హెచ్ఓడీలకు ఆదేశించారు. ఆస్పత్రిలో ఉన్న వెల్నెస్ క్లినిక్ సంబంధించిన పేషెంట్లకు ఆయా విభాగాలలో నుండి పేషెంట్లకు వెల్నెస్ క్లినిక్ కు వచ్చే విధంగా అవేర్నెస్ చేయాలన్నారు.ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ మెడిసిన్ అందుబాటులో ఉన్నాయని అన్నారు.
ఆసుపత్రిలోని అవుట్ సైడ్ ఇన్వెస్టిగేషన్స్ మరియు మెడిసిన్స్ బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్ ఓ డి లను ఆదేశించారు.
ఆసుపత్రిలోని పలు విభాగాలలో ఏసీల మరమ్మతులను పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు.త్వరలో పలు ఓపి విభాగాలకు సర్ప్రైజ్ విజిట్ చేస్తానని అన్నారు.
ఈ కార్యక్రమానికి డిప్యూటీ సూపరింటెండెంట్, డా.శ్రీరాములు, ఆసుపత్రి CSRMO, డా.వెంకటేశ్వరరావు, అడ్మినిస్ట్రేటర్, సింధు సుబ్రహ్మణ్యం, హెచ్వోడీస్, డా.శ్రీనివాసులు, డా.ఇక్బాల్ హుస్సేన్, డా.లక్ష్మీబాయి, డా.హరిచరణ్, డా.మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల విద్యాభివృద్ధి
పౌజియా కరీం ఫౌండేషన్ లక్ష్యం

విద్యకుపేదరికంఅడ్డుకాకూడదు : లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు గ్రహీత .

ప్రతి ఏటా ఉర్దూ విద్యాభివృద్ధి కి రూ 12 లక్షల సహాయం... : రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ కరీం.

వెలుగోడు ఫిబ్రవరి 25 రిపబ్లిక్ న్యూస్: పేద విద్యార్థుల విద్యాభివృద్ధి, ఫౌజియా కరీం ఫౌండేషన్ లక్ష్యమని ,విద్యకు పేదరికం అడ్డుకాకూడదని ఫౌజియా కరీం ఫౌండేషన్ చైర్మన్, రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్, లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు గ్రహీత ముల్లా అబ్దుల్ కరీం అన్నారు. అందులో భాగంగానే గత 14 సంవత్సరాలుగా ప్రతి ఏటా ఆత్మకూరు, వెలుగోడు ఉర్దూ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం, ఉపాధ్యాయుల గౌరవ వేతనం కోసం ,కళాశాల అభివృద్ధి కోసం రూ 15 లక్షలు సహాయం అందిస్తున్నామన్నారు. మంగళవారం నాడు స్థానిక జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటరమణ అధ్యక్షతన ఫౌజియా కరీం ఫౌండేషన్ స్కాలర్షిప్ల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భం ముల్లా అబ్దుల్ కరీం మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలు, లక్ష్యాలు కలిగి విద్యను అభ్యసించినట్లయితే దేనినైనా సాధించవచ్చు అన్నారు . ఉదాహరణకు ఉర్దూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 97% మార్కులు సాధించడమే అన్నారు . వక్తలు నసురుల్లా ఖాన్, హిదాయత్ అలీ ఖాన్, సుల్తాన్ మొహిద్దిన్ లు మాట్లాడుతూ విద్యాభివృద్ధి తో పాటు ,వరదల సమయంలో వరద బాధితులకు గృహ సామాగ్రి ,దుస్తులు, రేషన్ పంపిణీచేసి ఉదారతనుచాటుకున్నారన్నారు. అదేవిధంగా వెలుగోడు

జిల్లా పరిషత్తులు పాఠశాలలో అన్ని విభాగాల చెందిన డాక్టర్లచే మెగా మెడికల్ క్యాంపు నిర్వహించి, ఉచిత పరీక్షలతో పాటు మందులను కూడా సౌజియా కరీం ఫౌండేషన్ ద్వారా అందించారన్నారు.మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధి కోసం ఆయన కృషి చేశారన్నారు.చీఫ్ ఇంజనీర్ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో గట్టు తాండ నుండి కాలేజీ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకొని వచ్చి నిర్మాణాలు చేపట్టారన్నారు. వెలుగోడు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల మౌలిక వసతుల కోసం ప్రభుత్వం నుండి నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రంలో భారీ వరదలు సంభవించినప్పుడు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య కి కోటి రూపాయలకు పైగా నిధులను తమ కుమారులు కుద్దూస్, అలీమ్ లతో కలిసి అందించారన్నారు. ప్రతి ఏటా ఆత్మకూరు, వెలుగోడు విద్యార్థుల బుక్స్ మరియు బ్యాగులను కూడా అందించడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఆయన

సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం లైఫ్ అచీవ్మెంట్ అవార్డుతో సత్కరించిందన్నారు. అనంతరం విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఉపాధ్యాయులకు గౌరవ వేతనం, కళాశాల అభివృద్ధికి నిధులకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ మోమిన్ రసూల్, మైనార్టీ నాయకులు ఖలీల్ ఖాన్, సయ్యద్ భాష ,డాక్టర్ ముల్లా అబ్దుల్ ఆఫ్రిద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీల అబ్జర్వర్ గా పరుశ రాముడు

కర్నూల్ ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) మార్చి 1 వ తేదీ నుండి 3 తేదీ వరకు తెలంగాణ రాష్ట్రం నల్గొండ పట్టణంలోని నలంద కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించబోయే నాల్గవ సౌత్ జోన్ షూటింగ్ బాల్ పోటీల అబ్జర్వర్ గా పరుశ రాముడు నీ నియమించినట్టు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తర్వులు షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి జీత్ రాజ్ తోమర్ నుంచి ఉత్తర్వులు అందినట్టు తెలిపారు. పరుశ రాముడు ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొనసాగుతూ షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో ఎగ్జిక్యూటివ్ మెంబర్ హోదాలో ఉన్నట్టు తెలిపారు. గతంలో ఏషియన్ మరియు వరల్డ్ కప్ షూటింగ్ బాల్ పోటీలలో భారత జట్టు మేనేజర్ వ్యవహరించినట్టు కూడా తెలిపారు.

వెలుగోడులో చికెన్ మేళ

చికెన్ పకోడా గుడ్ల పంపిణీ.

వెలుగోడు ఫిబ్రవరి 25 రిపబ్లిక్ న్యూస్ వెలుగోడు పట్టణ మాదీనా చికెన్ సెంటర్ యాజమాన్యం షంషీర్ అలీ, జన్నత్ అలీ, ఫిరదోస్ అలీ ఆధ్వర్యంలో చికెన్ మేళ నిర్వహించి ఉచితంగా చికెన్ పకోడా - ఉడికిన గుడ్డు, మంగళవారం నాడు పంపిణీ చేశారు. బర్త్ ఫ్లూ వదంతులు నేపథ్యంలో ప్రజలలో ఉన్న అపోహలను తొలగించడానికి ఈ చికెన్ మేళాను నిర్వహించమన్నారు.వారు మాట్లాడుతూ నేడు 200 కేజీల చికెన్ పకోడా, వుండికించిన 2 వేల కోడిగుడ్లు ఉచితంగా అందజేశారని అన్నారు.

రెండు సిమ్ కార్డులు ఉన్నవాళ్లకి ట్రాయ్ గుడ్ న్యూస్

-ఇకమీదట నెలవారి పూర్తి రీఛార్జి లేదు

:-కురువ.రమేష్ (ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్).

పాములపాడు ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడులో జరిగిన విలేకరుల సమావేశంలో ఇకనుండి రెండు సిమ్ కార్డులు ఉన్నవాళ్లకి, లేక ఒకే సిమ్ కార్డు ఉన్న వాళ్లకి కూడా ట్రాయ్ గుడ్ న్యూస్ చెప్పిందని, ఇకమీదట వీళ్లు పూర్తి నెలవారి రీఛార్జి చేసుకోవాల్సిన అవసరం లేదని ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ కురువ.రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ %ఢ% తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజవర్గ యువనేత కురువ.రమేష్ మాట్లాడుతూ టెలికాం అథారిటీ ఆఫ్ ఇండియా సిమ్ కార్డు నెంబర్లు రద్దు కాకుండా కేవలం 20 రూపాయల రీఛార్జ్ చేసుకుంటే, కంపెనీలను బట్టి 30 రోజులు, 60 రోజులు, 90 రోజులు, 120 రోజులు వరకు ఉంటాయని, ఇన్కమింగ్ కాల్స్ కూడా వస్తాయన్నారు. గతంలో సిమ్ కార్డులు వాడిన, వాడకపోయినా 28 రోజులకు 150 రూపాయలు, 200, 250, 300, 350 రూపాయల వరకు రీఛార్జి చేసుకోవలసిన పరిస్థితి ఉండేది అన్నారు. దీని కారణంగా చాలామంది రెండు సిమ్ కార్డులకు డబ్బులు వేసుకోలేకపోవడం వలన, ఒక నెంబరు (రద్దు అయిపోయేది)ఎగిరిపోయేది అన్నారు. 12 సంవత్సరాల ముందు ప్రతి సిమ్ కార్డుకు ఎటువంటి బ్యాలెన్స్ లేకపోయినా ఇన్ కమింగ్ కాల్స్ వచ్చేవని, కేవలము అవుట్ గోయింగ్ కాల్స్ కు మాత్రమే రీఛార్జి చేసుకునే పరిస్థితి ఉండేది అన్నారు. ఇప్పుడు ట్రాయ్ తీసుకున్న నిర్ణయంతో సెల్ ఫోన్లు వాడే వారందరికీ ఇది మంచి గుడ్ న్యూస్ అన్నారు.

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి :డాక్టర్. శంకర్ శర్మ

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు అవుట్ డోర్ స్టేడియంలో స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో జిల్లా ఫిన్సింగ్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ శంకర్ శర్మ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఫిన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలు మార్చి నెల 1,2 తేదీల్లో జరగనున్నాయి. ఈపోటీల్లో పాల్గొనేందుకు కర్నూలు జిల్లా జట్టు ను ఎంపిక చేయనున్నారు. ఈసందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ ఫిన్సింగ్ క్రీడ ప్రత్యేకను వివరించారు. ఫిన్సింగ్ క్రీడ ఒలింపిక్ గేమ్ లో భాగంగా ఉందన్నారు. ఈఆటలో క్రీడాకారులకు ఏకాగ్రత ఎంతో అవసరం అన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని డాక్టర్ శంకర్ శర్మ సూచించారు. ప్రస్తుతం యువత సెల్ ఫోన్ కి అంకితం అయ్యి ఆనారోగ్య సమస్యలకు గురైతున్నారని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల సెల్ ఫోన్ కి దూరంగా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్. శంకర్ శర్మ, భూపతిరావు, శ్రీధర్ రెడ్డి, నాగేశ్వరరావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

శివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 26, 27, 28 తేదీలలో ఇస్కాల గ్రామ నందుల తిరుణాల

పాములపాడు ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్):- పాములపాడు మండలంలోని, ఇస్కాల గ్రామంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని ఈనెల 26, 27, 28 తేదీలలో నందుల తిరుణాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇస్కాల గ్రామం దగ్గర భవనాసి వాగు ఒడ్డున ఉన్న నందీశ్వర ఆలయం దగ్గర జరుగు తిరునాల కార్యక్రమాల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 26వ తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎర్రగుడూరు చింతల శివారెడ్డి కుమారులచే ఉచిత అల్పాహారము, ఖ్యాతం.రామకృష్ణ వారు ఉచితంగా మజ్జిగ సరఫరా చేస్తారన్నారు. రాత్రి 7 గంటల నుండి ప్రొద్దుటూరు హనుమాన్ చెక్కభజన బృందం వారిచే భజన కార్యక్రమం ఉంటుందన్నారు. 27వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటల నుండి నందీశ్వర స్వామి రథోత్సవము, నందికొల్ల ఉత్సవము జరుగుతుందని, కార్యక్రమంలో మాస్టర్ నారాయణ బృందం వారిచే మ్యూజిక్ బ్యాండ్ ఉంటుందన్నారు. 28వ తేదీ శుక్రవారం ఏర్వ.ప్రతాపరెడ్డి దాత సహకారంతో రాష్ట్రస్థాయి వృషభ రాజుల పాలబండలాగుడు పద్యాలు నిర్వహిస్తామన్నారు. ఈ పోటీలలో ఎంట్రీ ఫీజు 500 రూపాయలు కట్టవలెనన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి- 40,016/-, రెండవ బహుమతి- 30,016/-, మూడో బహుమతి- 20,016/-, నాలుగో బహుమతి- 15,116/-, ఐదవ బహుమతి- 10,016/-, ఆరవ బహుమతి- 5,016 లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ బండ లాగుడు పందాలలో పాల్గొన్న వారికి ఇస్కాల గ్రామ దుర్రోల్ల పెద్ద లక్ష్మయ్య, అక్కమ్మ లు ఉచిత భోజన వసతికల్పిస్తారు.మరిన్ని వివరాలకు నందీశ్వర ఆలయం రైతు సంఘం, గ్రామ కమిటీ- 9866513812, 8309925564, 9550561950 నెంబర్లకు ఫోన్ చేసి కనుక్కోవచ్చునన్నారు.

ఎస్సీ కాలనీలో సదుపాయాలు కల్పించండి

ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ బజారన్న

కర్నూలుప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్): కర్నూలు జిల్లాలో పలు కాలనీలలో కనీస సదుపాయాలు లేవని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్ సి బజారన్న ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన తెలుపుతూ ప్రభుత్వాలు మారినప్పుడు దళితుల అభివృద్ధికి ఆటంకం కలుగుతున్నదని, దళితుల పక్షాన ప్రభుత్వం నిలుస్తుందని చెప్పడం తప్ప, చేయడంలో నిర్లక్ష్యాన్ని వహిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోడుమూరు నియోజకవర్గంలో ఈనాటికి ఎస్సీ కాలనీలో తాగేందుకు నీరు కూడా లభించని దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. హంద్రీ నదిలో బోర్లు వేసి నీటిని తరలిస్తున్నారని దీనివల్ల ఎస్సీ కాలనీలో నీరు అందక అవస్థలు పడుతున్నారని, నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఎస్సీ కాలనీలో మంచినీరు అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

యూనివర్సిటీ పోటీలకు ఆర్ యూ హాండ్ బాల్ జట్టు ఎంపిక

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్): దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల హాండ్ బాల్ పురుషుల పోటీలు 27 ఫిబ్రవరి నుంచి మార్చ్ 3 వరకు పెరియర్ యూనివర్సిటీ సేలం తమిళనాడు లో జరుగుచున్నాయని ఈ పోటీలలో విశ్వవిద్యాలయ జట్టు పాల్గొంటుందని రాయలసీమ యూనివర్సిటీ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివ కిశోర్ తెలిపారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో క్రీడా దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.రాయలసీమ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ వెంకటేష్ బసవ రావు క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఉపకులపతి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి ప్రతిభ కనబరిచి యూనివర్సిటీ కి మంచి పేరు తేవాలని కోరారు.కార్యక్రమంలో రాయలసీమ విశ్వవిద్యాలయం రిజిస్టర్ Dr బోయ విజయ్ కుమార్ నాయుడు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ కె.వి శివ కిషోర్, యూనివర్సిటీ జట్టు కోచ్ ప్రభాకర్, దుర్గ పాల్గొన్నారు.**జట్టు వివరాలు:** అభినవ్, రోహిత్ & బాలు RU కాలేజ్,హర్షవర్దన్, రామకృష్ణ & నరేంద్ర సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజ్ కర్నూల్, ఎస్ రాజు, శ్రీలక్ష్మి కాలేజ్ సాహిల్, రియాజ్ & షేక్షావలి ఉస్మానియా డిగ్రీ కాలేజ్ కర్నూల్, ఎస్ వహీద్, ఆత్మకూర్,ఏ జగదీష్, కర్నూల్ డిగ్రీ కాలేజ్ ,రహంతుల్లా, ఆత్మకూర్, మహేష్,

కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడిగా సయ్యద్.షేక్షావలి నియామకం

:-జె.లక్ష్మీ నరసింహ యాదవ్(నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు).

పాములపాడు ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్):- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడిగా సయ్యద్.షేక్షావలి నీ అధిష్టానం ఉత్తర్వులు మేరకు నియామక పత్రాన్ని నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు జే.లక్ష్మీ నరసింహ యాదవ్ ఈరోజు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జె.లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, యువ నేత రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ ఏఐసిసి అధ్యక్షురాలు వైఎస్. షర్మిల రెడ్డి ఉత్తర్వుల మేరకు అన్ని కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ పాములపాడు మండల అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన ఎస్.షేక్షావలి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్.షర్మిల రెడ్డి, నందికొట్కూరు నియోజవర్గ మాజీ ఎమ్మెల్యే తోగురు.ఆర్థర్, నంద్యాల జిల్లా డిసిసి అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నందికొట్కూరు నియోజవర్గ ఇన్చార్జి తేనె.నాగరాజు ల సహకారంతో నాకు ఈ అవకాశం రావడం జరిగిందని, వారిద్దరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నా మీద నమ్మకంతో నన్ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడిగా నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలందరికీ కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మైనార్టీలలో రాజకీయ, సామాజిక, ఆర్థిక చేతనం తీసుకొచ్చేందుకు నేను కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మైనార్టీలకు అందించే సంక్షేమ పథకాలు వారికి సక్రమంగా అందించేందుకు మైనార్టీ సెల్ కృషి చేస్తుందని అన్నారు. అదేవిధంగా ఇటు రాష్ట్రంలో, అటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉస్మాన్ భాష,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జూటూరు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

హాస్పటల్ అభివృద్ధిపై సమీక్ష

సమీక్షిస్తున్న ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవ రెడ్డి

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 25, (రిపబ్లిక్ న్యూస్):- స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి పై హాస్పిటల్ కమిటీ సమీక్ష నిర్వహించింది. ఆరోగ్య కేంద్రానికి రూ 87.500 లు నిధులు మంజూరయ్యాయి. దీంతో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అధ్యక్షతన మంగళవారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ సవితతో పాటు తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో దస్తగిరిలు హాజరయ్యారు. ప్రస్తుత ఆ నిధులతో హాస్పిటల్లో అత్యవసరం ఉన్న పరికరాలు కొనుగోలు చేసేందుకు తీర్మానం చేశారు. ముందుగా కాస్పుల గది, ల్యాబ్ లో తరచూ విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగినప్పుడు అవసరాల పదార్థాల పరిస్థితి వస్తుందని ఈ క్రమంలో ఇన్వర్టర్ కొనుగోలు చేసేందుకు తీర్మానించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే ప్రస్తుత గ్రామాల్లో జరుగుతున్న క్యాన్సర్ సర్వే నిర్ధారణ కోసం అవసరమైన పరికరాలు సిబ్బంది వద్ద లేవని వాటిని కొనుగోలు చేసేందుకు తీర్మానించినట్లు చెప్పారు. వీటితోపాటు మరిన్ని చిన్నచిన్న మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టినట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళకు రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

బాధితురాలికి వంట సామాగ్రి కిట్టు అందజేస్తున్న రెడ్ క్రాస్ సభ్యులు

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 25, (రిపబ్లిక్ న్యూస్):- మండల పరిధిలోని కడమల కాలువ గ్రామంలో గత రెండు రోజుల క్రితం జరిగిన అగ్ని ప్రమాద ఘటనలో గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు చెందిన గుడిసె కాలిపోయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ అయినటువంటి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బండి ఆత్మకూర్ మండల రెడ్ క్రాస్ సభ్యులు బాధితురాలికి చేయూతనందించారు. మంగళవారం నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి చేతుల మీదుగా వంట సామాగ్రి కిట్టు టార్పాలిన్ పట్టాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి వైద్యులు శ్రీనివాసులు, షరీఫ్ ,మోహన్, భరత్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో మందుల కొరత

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని క్యాజువాలిటీ, మరియు అత్యవసర విభాగాలలో మందుల కొరతపై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రిలోని పలు రకాల మందులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 1.క్యాజువాలిటీ మరియు ఎమర్జెన్సీ విభాగాలలో మందుల కొరత లేదు ఎమర్జెన్సీ మెడిసిన్ కొరకు దానికి సంబంధించిన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకున్నామన్నారు పేషంట్ కి అవసరమైన మందులు ఇవ్వడానికి ఆసుపత్రి నందు అందుబాటులో ఉన్నాయని అన్నారు కొన్ని మందు లేని వాటిపై లోకల్ పర్చేజ్ లో మందులన్నీ కొనుగోలు చేశాము పీఎంబీజెకె ద్వారా మరియు లోకల్ ఏజెన్సీ నుంచి అన్ని అత్యవసర మందులు కొనుగోలు చేసినట్లు తెలిపారు మందుల కొరత ఎలాంటి సమస్య లేదు అన్ని రకాలుగా మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. 2.ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు రోగులు క్షతగాత్రులు అత్యవసర విభాగానికి వస్తే వారిని ఎక్సరే, స్కానింగ్ తీసుకెళ్లేందుకు స్ట్రెచర్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. 3.న్యూ దయాగ్నోస్టిక్ సెంటర్లో వైద్యపరీక్షల కొరకు హెల్ప్ డెస్క్ అందుబాటులో పెట్టామని అన్నారు. 4.ఆసుపత్రిలోని అవసరమైన మందులు అందుబాటులు ఉన్నాయి, ఎవరైనా బయటికి రాస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 5.రోగులు ఏమన్నా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకొస్తే దానికి వెంటనే పరిష్కరిస్తానని అన్నారు.

కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలు లోనే ఏర్పాటు చేయాలి

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలు లోనే ఏర్పాటు చేయాలనీ, రాయలసీమ ప్రజా సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఈ రోజు కర్నూల్ కలెక్టరేట్ ఎదుట వేదిక ఆధ్వర్యం లో నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. వేదిక కన్వీనర్ రామకృష్ణా రెడ్డి అధ్యక్షత వహించిన ఈ నిరసన ప్రదర్శన లో వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని హైదారాబాద్ నుండి అమరావతికి తరలించాలన్న నిర్ణయం అర్థరహితమని ప్రకటించారు. హంద్రీ పరిరక్షణ సమితి నాయకులు కల్లూరు చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి ప్రభుత్వాలు రాయలసీమ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉన్నాయని, రాయలసీమలో కరువులు, వలసలు, రైతుల ఆత్మ హత్యలు నిత్యకృత్యాలయ్యాయని, తక్షణమే రాయలసీమలో పెండింగు ప్రాజెక్టులను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ విద్యా వంతుల వేదిక కో కన్వీనర్ విజయ భాస్కర రెడ్డి మాట్లాడుతూ, రానున్న రాష్ట్ర బడ్జెట్ లో రాయలసీమకు అన్ని రంగాలలో 42% నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ రాయలసీమ వున్న రాష్ట్ర స్థాయి సంస్థలను కర్నూల్ లోనే యధావిధిగా కొనసాగించాలనీ, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కేంద్ర కార్యాలయాన్ని కడపలోనే యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

జన విజ్ఞాన వేదిక బాధ్యులు శేషాద్రి రెడ్డి మాట్లాడుతూ విభజన చట్టంలో రాయలసీమకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న మాట్లాడుతూ ప్రభుత్వ రంగం లో కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని, ప్రత్యేకంగా గుంతకల్లు రైల్వే జోన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నాటి నిరసన ప్రదర్శన లో ఇంకా ప్రజాభ్యుదయ సంస్థ నాయకులు భార్గవ, %ాణూ×% నాయకులు, చాంద్, ఆరిఫ్, %ూ×ఖజ% నాయకులు మనోహర్ మాణిక్యం, శేషగిరి, సుంకన్న, రమణారెడ్డి, %జూ×% నాయకులు పాల్గొని, ప్రసంగించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించారు. విజయ భాస్కర రెడ్డి. కో కన్వీనర్.

సీసీ రోడ్డును పరిశీలించిన ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

మంత్రాలయం :: ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ను ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పరిశీలించారు. మంగళవారం మంత్రాలయం తుంగభద్ర నదిలో అక్రమ ఇసుక రవాణా తహసీల్దార్ రవి, సిఐ రామాంజులు తో కలిసి పరిశీలించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండుపోగు నేపాల్ సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మార్గమధ్యంలో చిలకలడోన లో సిసి రోడ్డు ను పరిశీలించి రోడ్ ఫిట్నెస్ అధికారులు త్వరలోనే పర్యటించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. సబ్ కలెక్టర్ సీసీ రోడ్డు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిసి రోడ్డుకు సంబంధించి ఫిట్నెస్ అధికారులు నివేదిక బట్టే చర్యలు ఉంటాయని ఆదోని సబ్ కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా ముసలి వాళ్లు రాత్రిపూట వేళ్లలో నడవడానికి చాలా ఇబ్బందిగా ఉందని కొన్ని సందర్భాల్లో కిందికి పడటం కూడా జరిగిందని అలాగే యాక్సిడెంట్లకు గురవుతున్నారని ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సిసి రోడ్డు పై ఖచ్చితమైన హామీ ఇవ్వడం జరిగినదని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సల్మాన్, నాగన్న, ఏసు మిత్ర,తదితరులు పాల్గొన్నారు

దేవనకొండ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుని పై వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు...

పోలీసులకు, అధికారులకు ఫిర్యాదు చేసిన యువకుడు - నారిపోగు నరసప్ప

బాగున్న మరుగుదొడ్లను ఎందుకు తొలగించారు?

మాస్టర్ తీరుపై విచారణకు డిమాండ్ !

రాత్రిపూట ప్రభుత్వ సామగ్రిని తరలించడం మీ విధి ధర్మమా?

బాంబే నుండి వచ్చిన ఎన్జీవోను సాకుగా చూపించి స్కూల్ వసతుల దోపిడీ !



దేవనకొండ ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) :

కర్నూలు జిల్లా దేవనకొండ మండలంలో గల హైస్కూల్‌లో ఇంచార్జ్ హెడ్మాస్టర్ మద్దిలేటి తన అధికారాన్ని పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, ప్రభుత్వ నిధులతో నిర్మించి మంచి స్థితిలో ఉన్న మరుగుదొడ్లను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తొలగించి, రాత్రివేళ దొంగతనంగా వాటి నిర్మాణానికి ఉపయోగించిన స్టీల్ రాడ్లు, రేకులు మరియు ఇతర విలువైన సామగ్రిని తన స్వప్రయోజనాల కోసం తరలించుకున్నారు. విద్యార్థులకు అత్యవసరమైన మౌలిక వసతులను లభించకుండా చేసి, ప్రభుత్వ ఆస్తులను నిర్లక్ష్యంగా నాశనం చేయడం విద్యా వ్యవస్థపై ఆయనకు ఉన్న అస్సలు ఆసక్తి ఏమిటో స్పష్టంగా చూపుతుంది. ఒక ప్రభుత్వాధికారిగా విద్యార్థుల సంక్షేమాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ తన హోదాను ఉపయోగించుకొని అక్రమ కార్యకలాపాలకు పాల్పడటం నైతికంగా తప్పని మాత్రమే కాకుండా, చట్టపరంగా కూడా శిక్షార్హమైన చర్యగా మారిన ఈ ఘటన గ్రామస్థుల ఆగ్రహాన్ని రేకెత్తిస్తుంది. ఒకప్పుడు గౌరవప్రదమైన హెడ్మాస్టర్ పదవిని ఒక వ్యక్తి తన స్వార్థ ప్రయోజనాల కోసం ఎలా దిగజార్చగలడో చెప్పే శోచనీయ ఉదాహరణగా మారుతునట్లు ప్రజలు గుసగుసలు, ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడంతో పాటు, విద్యార్థుల హక్కులను కాలరాస్తూ వారి ఆరోగ్య భద్రతను ప్రమాదంలోకి నెట్టి, ప్రభుత్వ ఆస్తులను స్వయంగా దొంగిలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్న దేవనకొండ యువకుడు నారిపోగు నరసప్ప,ఈ అక్రమ కార్యకలాపాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, దేవనకొండ పోలీస్ స్టేషన్, ఎంఈఓ (మండల విద్యా అధికారి), ఎంపీడీవో (మండల పరిషత్ అభివృద్ధి అధికారి), ఎమ్మార్వో (మండల రెవెన్యూ అధికారి) మరియు పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ లకు అధికారికంగా కంప్లైంట్ ఇచ్చినట్లు నారిపోగు నరసప్ప తెలిపారు, నరసప్ప మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేసిన ఇంచార్జ హెడ్మాస్టర్ మద్దిలేటి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు, దీనికి సంబంధించి ఎలాంటి అనుమతి లేకుండానే ప్రభుత్వ ఆస్తులను దుర్వినియోగం చేయడం హెడ్మాస్టర్ బాధ్యతారాహిత్యాన్ని తెలియచేస్తుంది. సంబంధిత అధికారులు ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తారో చూడాల్సిన అవసరం ఏర్పడినప్పటికీ, ఇప్పటి వరకు హెడ్మాస్టర్ మద్దిలేటి నుంచి ఎలాంటి స్పష్టమైన వివరణ రాకపోవడం, ఆయన పై పెరుగుతున్న ఆరోపణలకు మరింత బలం చేకూరుస్తుంది. ఒక ప్రభుత్వ అధికారి విద్యార్థుల హక్కులను, ప్రజల నమ్మకాన్ని ఎలా తేలిగ్గా తుంచగలడో చూపిస్తున్న ఈ ఘటనపై ప్రజలు ఇప్పుడు ప్రభుత్వ అధికారుల తీరుపై ప్రశ్నలు వేసే స్థాయికి చేరుకున్నారు.ఈ వివాదం మరింత ముదిరి, విద్యాశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ వరకు చేరుతుందా లేదా అనేదే ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న ప్రధాన అంశంగా మారింది.

ధృవీకరణ పత్రాలుజీవన్ ప్రమాణ ప్రభుత్వ యాప్ ద్వారా తప్పనిసరిగా సమర్పించాలి

జిల్లా ఖజానాధికారి, కర్నూలు.

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్): జీవన ప్రమాణ ధృవీకరణ పత్రాలు సమర్పించుటకు చివరి తేది: 28, ఫిబ్రవరి, 2025.ప్రభుత్వ పింఛనుదారులు ఈ నెల 28లోగా (28.02.2025) జీవన్ ప్రమాణ ధృవీకరణ పత్రాలు ఖజాన కార్యాలయంలో జీవన్ ప్రమాణ్ ప్రభుత్వ యాప్ ద్వారా గాని తప్పని సరిగా సమర్పించాలని జిల్లా ఖజాన అధికారి శ్రీ.బి. రామచంద్రరావు తెలిపారు.కర్నూలు జిల్లాలో 18,707 పించాన్దారులకుగాను 15,701 మంది జీవన్ ప్రమాణ్ ధృవీకరణ పత్రాలు సమర్పించారన్ని ఇంకా 3,006 మంది ఇవ్వవలసిందని తెలియజేశారు. కదలలేని పించన్దారులు వివరాలు తెలియజేసినచో, ఖజానా సిబ్బంది ద్వారా ఫించన్దారు ఇంట్టి వద్దనే జీవన్ ప్రమాణ్ ధృవీకరణ పత్రాన్ని ప్రభుత్వ యాప్ ద్వారా అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.పించనుదారుల సమస్యలపై సంఘలతో జిల్లా ఖజానా కార్యాలయములో సమావేశము నిర్వహించి పించనుదారుల సమస్యలపై తగు చర్యలు తీసుకొంటామని తెలియజేశారు.

ప్రభుత్వ కార్యాలయంలో షి బాక్స్ లనుఏర్పాటు చేయలి

కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 25(రిపబ్లిక్ న్యూస్)

ఏపీజేఏసి అమరావతి కర్నూలు జిల్లా అసోసియేషన్, మహిళా విభాగంతో కలిసి గౌరవనీయులైన జిల్లా కలెక్టర్ .రంజిత్ భాష ఏపీజేఏసి అమరావతి కర్నూలు జిల్లా చైర్మన్ కె.వై.కృష్ణ నాయకత్వంలో, కలుసుకున్నారు.పని ప్రదేశాలలో లైంగిక వేధింపులను అరికట్టడానికి ప్రభుత్వ కార్యాలయాలలో షీబాక్స్‌లను ఏర్పాటు చేయాలని ఏపీజేఏసి అమరావతి మహిళా విభాగం అభ్యర్థనను సమర్పించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించి ఏపీజేఏసి అమరావతి గౌరవనీయ జిల్లా కలెక్టర్‌ను కూడా అభ్యర్థించింది. శ్రీమతి.సాయిరాభాను, చైర్‌పర్సన్, మహిళా విభాగం, శ్రీ లక్ష్మీరాజు, %+ూ%, ఏపీజేఏసి అమరావతి కర్నూలు, శ్రీమతి పద్మావతి, %+ూ% మహిళా విభాగం, ఏపీజేఏసి అమరావతి క్లాస్ %×ు% ఉద్యోగులు మాడిలేటి మరియు డ్రైవర్స్ అసోసియేషన్ నాగేశ్వరరావు మరియు ఇతర మహిళా ఉద్యోగులు హాజరయ్యారు.

ముస్తాబవుతున్న కాల్వబుగ్గ దేవస్థానం

1న ఎద్దుల పోటీలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే చరితా రెడ్డి..



ఓర్వకల్లు ప్రతినిధి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వ బుగ్గ శ్రీ భ్రమరాంభ బుగ్గరామేశ్వర స్వామి దేవస్థానం ముస్తాబు అవుతోంది.ఈనెల 28వ తేదీ సాయంత్రం 5 గంటలకు రథోత్సవ కార్యక్రమం జరగనుంది.ఈ రథోత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వస్తున్న సంగతి తెలిసిందే. దేవాలయాన్ని నూతన రంగులతో అలంకరించారు. రథోత్సవాన్ని హంగులతో తీర్చి దిద్దుతున్నారు.రకరకాల అంగళు ,,ఉయ్యాలలు, చిన్నపిల్లలకు తగిన రీతిలో వారు ఆడుకొనుటకు వస్తువులను ఏర్పాటు చేస్తున్నారు.అంతే కాకుండా రకరకాల బల్బులతో ఈ సంవత్సరం నూతనంగా చాలా పొడవుగానున్న బల్బుల బోర్డును ప్రత్యేక ఆకర్షణగా ఏర్పాటు చేస్తున్నారు.పలు రకాల ఆటల పోటీలు,భజన పోటీలు నిర్వహిస్తున్నారు. మార్చి 1న ఉదయం 8 గం.కు రాష్ట్రస్థాయి ఎద్దుల పోటీల ప్రారంభోత్సవానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, గౌరు వెంకటరెడ్డి రానున్నారు. మొదటి బహుమతి లక్ష, రెండవది 80వేలు,మూడవది 60,నాలుగవది 40,5 వ బహుమతి 20 వేలు,ఆరవ బహుమతి 10 వేలు,ఏడవ బహుమతి 6 వేలు,8వ బహుమతి 5 వేలు నిర్వహిస్తున్నట్లు అదే విధంగా రెండవ తేదీ న్యూ క్యాటగిరి సైజు బండలాగు పోటీలు ఉదయం ప్రారంభం అగును.వీటిలో 8 బహుమతులు ఉన్నాయని కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీలు నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మరియు టీటీడీ పాలక మండలి సభ్యులు మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో జరగనున్నాయి.

మహానంది పుణ్యక్షేత్రంలో సింహ వాహనం పై కొలువుదీరిన స్వామి అమ్మవార్లు



మహానంది, ఫిబ్రవరి 25, (రిపబ్లిక్ న్యూస్): బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహానందీశుడు మంగళవారం రాత్రి సింహ వాహనంపై కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి చేపట్టిన ఆలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ ప్రాకారంలో, మాడ వీధుల వెంట స్వామివారు సింహవాహనంపై రాగా వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి ,వేదపండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర ఆవధాని, ప్రధాన అర్చకులు మామిళ్లపల్లి ఆర్జునశర్మ, ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు శ్రీశైలం శ్రీనివాసులు(చిన్నా), మహానంది శ్రీనివాసులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ అంటే అందరి ప్రదేశ్ గా గుర్తెరగాలి :బొజ్జ

నంద్యాల ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) : ఏపీ అంటే అమరావతి పోలవరం కాదు.. ఇది "అందరి ప్రదేశ్" ... అని పాలకులు గుర్తెరగాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాయలసీమలో మరమ్మత్తులకు నోచుకోక శిథిలావస్థలో వున్న ప్రాజెక్టులకు నిధులు లేవని చెబుతున్న ప్రభుత్వం అమరావతిలో వందల కోట్ల ఖర్చుతో నూతన రిజర్వాయర్లను నిర్మించ తలపెట్టిన ప్రభుత్వ తీరు పట్ల రాయలసీమ సమాజం ఆగ్రహం వ్యక్తం చెస్తోందన్నారు.

కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం నంద్యాలలో వందలాది మంది రైతులతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వైసిపి, సిపిఐ, సిపిఎం, ముస్లిం లీగ్, ఎఐకెయస్ తో పాటు రైతు, వాణిజ్య,వర్తక, కార్మిక సంఘాలతో పాటు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించి ర్యాలీలో పాల్గొన్నారు. నంద్యాలలో పెద్ద బండ దగ్గర ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుండి గాంధీ చౌక్ కల్పనా సెంటర్ శ్రీనివాస నగర్ సెంటర్ మీదుగా తాలూకా ఆఫీస్ కార్యాలయం వరకు జరిగిన కార్యక్రమంలో పలు సెంటర్స్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రజాసంఘాల ప్రతినిధులు వెనకబడిన ప్రాంతాల ప్రభుత్వ ఆలక్ష్యాన్ని తీవ్రంగా నిరసించారు. రాయలసీమ పట్ల పాలకుల నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజా సంఘాలకు అడుగడుగునా స్థానిక ప్రజలు స్వాగతం పలకడమే కాకుండా అనేక ప్రదేశాల్లో మంచినీళ్లు, మజ్జిగ ఏర్పాటు ప్రజల ఆశల, ఆకాంక్షల స్థాయిని తెలుపుతుందని వక్తలు పేర్కొన్నారు. ర్యాలీ

సందర్భంగా పెల్లుబికిన ప్రజల ఆశల, ఆకాంక్షలను ప్రభుత్వం అర్థం చేసుకొని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి దోహదపడుతుందన్న భావనను ఈ సందర్భంగా వక్తలు వ్యక్తపరిచారు.

ఈ సందర్భంగా సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ..

పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు 80 టి యం సి ల నీరందిస్తున్న నేపథ్యంలో శ్రీశైలం రిజర్వాయర్ నుండి కృష్ణా డెల్టాకు నీరివ్వవలసిన అవసరం లేదు...నాగార్జునసాగర్ - ప్రకాశం బ్యారేజి మద్యన కృష్ణానది ఉపనదులైన పాలేరు, మున్నేరు, మూసీల నుండి వచ్చే కృష్ణా జలాలు నిలువ ఉంచుకోవడానికి కృష్ణా డెల్టాకు పులిచింతల రిజర్వాయర్ వుంది..ఈ నేపథ్యంలో బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం శ్రీశైలం రిజర్వాయర్ లో విద్యుత్ ఉత్పత్తి

నాగార్జునసాగర్ ఆయకట్టుకు హక్కుగా కేటాయించిన కృష్ణా జలాల పరిమాణానికి లోబడే నీటి విడుదల చేయవలసి వుండగా శ్రీశైలం ప్రాజెక్టు నుండి వందలాది పి ఎం సి ల నీటిని దిగువకు విడుదల చేస్తూ శ్రీశైలం రిజర్వాయర్ ను ఎండగడ్తూ రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని బొజ్జా మండిపడ్డారు. శ్రీశైలం రిజర్వాయర్ కనీస నీటిమట్టం 854 అడుగులుగా కె ఆర్ ఎం వి కర్వ్ ని రూపొందించిందనీ.. క్యారీ ఓవర్ గా 60 టీఎంసీ శ్రీశైలం ప్రాజెక్టులో నిలువ ఉంచుకునే హక్కును బచావత్ ట్రిబ్యునల్ కల్పించిన విషయాన్ని ఆయన గుర్తు చేస్తూ దశాబ్దాలుగా ఏనాడు కూడా శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను ఏ ప్రభుత్వం కూడా పాటించలేదని దుయ్యబట్టారు. జనవరి 6, 2021 మరియు జులై 6, 2021 న విజయవాడలో అఖిలపక్ష సమావేశంలో కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానానికి ఆనాడు తెలుగుదేశం పార్టీ కూడా పూర్తి మద్దతు ఇచ్చిందని నేడు అదే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మాటమార్చి విజయవాడలో కె ఆర్ ఎం బి ఏర్పాటు చేస్తామని ప్రకటించడాన్ని రాయలసీమ సమాజం దిగ్భ్రాంతికి గురైందని తెలిపారు. ఈ ఫిబ్రవరి 9, 10 తేదీలలో విజయవాడలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సి.పి.ఐ కార్యదర్శి రామకృష్ణ ఆద్వర్యంలో జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు గారికి విపులంగా తెలియచేయడం జరిగిందనీ అందులో భాగంగా కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని మంత్రి గారిని కోరామని తెలిపారు. అయితే అఖిలపక్ష నాయకులు చేసిన విజ్ఞప్తిని ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా కె ఆర్ ఎం బి ని విజయవాడలో ఏర్పాటు చేస్తామని ఏకపక్షంగా ప్రకటించిన ప్రభుత్వ చర్యను తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజాస్వామ్యంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలను గౌరవిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలే గానీ ఏకపక్ష నిర్ణయాలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయకూడదని ప్రభుత్వానికి హితవు పలికారు.

రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి పాలకులు ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇచ్చి నియంతలా వ్యవహరించడం మంచి పరిణామం కాదనీ, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను గౌరవించి నిర్ణయాలను తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు.

కృష్ణానది జలాల పర్యవేక్షణలో అత్యంత క్రియాశీలకంగా వున్న శ్రీశైలం ప్రాజెక్టు ఉన్న కర్నూలులోనే కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలని రాయలసీమ సమాజం కోరుకుంటున్నదనీ, అందుకు విరుద్ద చర్యలు పాలకులు తీసుకుంటే రాయలసీమ వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని బొజ్జా హెచ్చరించారు.ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేరిట వ్రాసిన లేఖను నంద్యాల తహశీల్దారు ప్రియదర్శిని కి అందచేయడమైనది.

ఈ ర్యాలీలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, సిపిఐ పార్టీ నాయకులు రంగనాయకులు, సిపిఎం పార్టీ రాజశేఖర్, రైతు నాయకులు ఉప్పలపాటి బాలీశ్వరరెడ్డి,

గవర్నర్ ప్రసంగం సందర్భంగా వైకాపా తీరు గర్హనీయం

సభ్యత మరచి ప్రవర్తించిన మాజీ సిఎం -స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసహనం

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

అసెంబ్లీలో వైకాపా సభ్యుల ప్రవర్తనపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ సమావేశాల రెండోరోజు సభ ప్రారంభం కాగానే ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం సమయంలో వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు సరికాదన్నారు. సీఎంగా పనిచేసిన వ్యక్తి సభ్యత మరిచి ప్రవర్తించారని జగన్‌ను ఉద్దేశించి అయ్యన్న వ్యాఖ్యానించారు. తన పార్టీ సభ్యుల తీరును నియంత్రించాల్సింది పోయి కూర్చుని నవ్వుకుంటారా? అని నిలదీశారు. బొత్స వంటి సీనియర్ నేత పక్కనే ఉండి కూడా జగన్ చేసేది తప్పని చెప్పలేదని ఆక్షేపించారు. రానున్న రోజుల్లో ఇలాంటివి జరగడానికి వీల్లేదని.. ఇకనైనా జగన్ విజ్ఞతతో వ్యవహరించాలన్నారు. ఇదిలావుంటే 'సాక్షి' మీడియాకు ప్రివిలేజ్ నోటీసులు ఇవ్వాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నిర్ణయించారు. సభా హక్కుల కమిటీకి ఆ పత్రిక కథనాలను రిఫర్ చేశారు. ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు జరగకుండా రూ.కోట్లు వెచ్చించారంటూ తప్పుడు కథనం రాశారని నందికొట్కూర్ ఎమ్మెల్యే జయసూర్య సభ దృష్టికి తీసుకొచ్చారు. సాక్షి మీడియాపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో స్పీకర్ స్పందిస్తూ సభా హక్కుల కమిటీకి రిఫర్ చేశారు.

యాగంటిలో శివరాత్రి ఏర్పాట్లు

కర్నూలు,ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

శివరాత్రిని పురస్కరించుకొని యాగంటి క్షేత్రం ఉమామహేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో తెలిపారు. క్యూలైన్ల వెంట చలువ పందిళ్లు, అవసరమైన చోట శామియానాలు, లైటింగ్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. దాతల సహకారంతో మజ్జిగ పాకెట్లను భక్తులకు అందించనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాలనుంచి వచ్చే భక్తులు వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశామన్నారు. ఆలయంలో శానిటైజేషన్ పూర్తి చేసి అవసరమైన చోట డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశామన్నారు. భక్తుల స్నానాల కోసం ప్రత్యేక ట్యాంకులు, కొళ్ళాయి సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవసరమైన భక్తులకు ఉచితంగా మందులు పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేశామన్నారు.

కోటప్పకొండకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

రద్దీకి అనుగుణంగా ప్రత్యేక ట్రిప్పులు

గుంటూరు,ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) : కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండతో పాటు ఇతర ఆలయాలకు సోమవారం నుంచి అదనపు బస్సులను నడపనున్నట్లు ఆర్టీసీఅధికారులు తెలిపారు. భక్తులకు రద్దీకి అనుగుణంగాబస్సులను ఏర్పాటు చేశామన్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, కోటప్పకొండ కింద, పైనతో పాటు ఇతర శైవక్షేత్రాలలో మొత్తం క్యాంపులను ఏర్పాటు చేసి నిరంతరం సిబ్బంది పర్యవేక్షించనున్నట్లు ఆర్ఎం తెలిపారు. అలానే మార్గమధ్యంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు మొబైల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కోటప్పకొండ పైకి, కిందకి రాకపోకల కోసం ప్రత్యేకంగా బస్సులను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. సాధారణ భక్తులతో పాటు వీఐపీల కోసం ప్రత్యేక బస్సులను కేటాయించినట్లు ఆర్ఎం తెలిపారు. రెండు మూడు రోజుల పాటు భారీ సంఖ్యలో బస్సులను తిప్పుతారు. గుంటూరు నుంచి చిలకలూరిపేట మీదుగా కోటప్పకొండకు చేరుకునే వీలుంది. గుంటూరు నుంచి నరసరావుపేట మీదుగా కోటప్పకొండకు వెళ్లవచ్చు.అటు చిలకలూరిపేట రోడ్డులో, ఇటు నరసరావుపేట వైపు కూడా ప్రత్యేకంగా బస్‌స్టేషన్ ఏర్పాటు చేసారు. వందలాది బస్సులు వెంట వెంటనే తిరుగుతుంటాయి. రాత్రి అయ్యేసరికి కొండ వద్ద జనసంద్రమై ఉంటుంది.కార్తీకమాసంలో కొండ పైకి సోమవారం, ఆదివారం రోజుల్లో బస్సులు తిరుగుతాయి. నరసరావుపేట, కోటప్పకొండ, చిలకలూరిపేటకు నిత్యం బస్సులు తిరుగుతుంటాయి.

ఎపిలోనూ జన కులగణన చేపట్టండి

చంద్రబాబు, పవన్‌లను కోరిన విహెచ్

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

తెలంగాణ తరహాలో ఎపిలోనూ కులగణన చేపట్టాలని కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లను కలిశారు. జనగణన కుల ప్రాతిపదికన జరగాలని కోరారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి ప్రధాని మోడీతో సత్సంబంధాలు ఉన్నాయి.. కచ్చితంగా కుల ప్రాతిపదికన జనగణనపైన మోడీతో చర్చించాలని హనుమంతరావు కోరారు. తెలంగాణ సీఎంరేవంత్ రెడ్డి ఇప్పటికే తెలంగాణలో జనగణన ప్రారంభించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ.. చంద్రబాబు, పవన్‌లను కుల ప్రాతిపదికన జనగణన చేయాలని కోరడానికి కలిశానని తెలిపారు. బీసీలకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని అడిగానన్నారు. కర్నూలు దగ్గర పెదపాడు గ్రామానికి దామోదర సంజీవయ్య పేరు పెట్టాలి.. ఆ ప్రాంతంలో స్మృతి వనం కట్టాలని వీహెచ్ పేర్కొన్నారు. అందుకోసం పవన్ కళ్యాణ్ కోటి రూపాయల విరాళం ఇచ్చారని తెలిపారు. మరోవైపు.. జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదని వీహెచ్ ఆరోపించారు. నీతి నిజాయితీ కలిగిన వ్యక్తి.. చనిపోయినప్పుడు కూడా సొంత ఇల్లు లేదని అన్నారు. ఆయనకి న్యాయం జరగాలని వి.హనుమంతరావు కోరారు. రాజకీయలలో డబ్బులు

సంపాదించడం ఒక సిస్టం అయ్యింది.. పవన్ చొరవ తీసుకోవాలి, సహకరించాలన్నారు. మరోవైపు.. జనగణనతో పాటు కులగణన కూడా జరగాలి పవన్‌ని కోరుతున్నానన్నారు. ఏపీలో కాంగ్రెస్ భవిష్యత్తులో అధికారంలోకి వస్తుందని వీహెచ్ తెలిపారు.

ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తాం: రేవంత్ రెడ్డి

ప్రపంచ లైఫ్ సెన్సెస్ రాజధానిగా హైదరాబాద్ మారిందన్న రేవంత్ రెడ్డి

పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్న ముఖ్యమంత్రి

పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామన్న రేవంత్ రెడ్డి

ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నౌకాశ్రయాన్ని కలిపేలా ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా మార్గాన్ని ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న బయో ఆసియా సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా మారిందని అన్నారు. ఈ సదస్సుతో హైదరాబాద్‌కు అంతర్జాతీయంగా పేరు వచ్చిందని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లో ప్రపంచ ప్రసిద్ధ ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ కంపెనీలు ఉన్నాయని అన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలను ప్రోత్సహించేలా తమ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఉన్నత విద్యపై పెట్టుబడులు బాగా పెరిగాయని వివరించారు. ఎందరో శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్లను తయారుచేశామని పేర్కొన్నారు. నిపుణుల కృషితో జీనోమ్ వ్యాలీని ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు.పదేళ్లలో ట్రిలియన్ డాలర్ల ఆర్థిక

వ్యవస్థగా రాష్ట్రాన్ని మారుస్తామని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ సహా భారీ ప్రాజెక్టులు వస్తున్నట్లు చెప్పారు. భారత ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా హైదరాబాద్ మారిందని అన్నారు. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయం హైదరాబాద్?లోనే నమోదవుతోందని అన్నారు. తెలంగాణ ఆర్టీసీలోకి 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామని ఆయన అన్నారు.

ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా చేస్తామని తెలిపారు. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాల్లో హైదరాబాద్ ఒకటి అనేలా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. చైనా ప్లస్ వన్ అవసరాలు తీర్చే కేంద్రంగా నగరాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రపంచం నలుమూలల నుండి పెట్టుబడులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను రేడియల్ రోడ్లతో అనుసంధానం చేస్తామని అన్నారు. రేడియల్ రోడ్లకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్రంలో మెగా డ్రైపోర్టును అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఆవిష్కరణలు పరిశోధన, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా హైదరాబాద్ మారాలని ఆకాంక్షించారు. అమెజాన్ సంస్థ హైదరాబాద్‌లో తన కార్యకలాపాలను విస్తరించిందని తెలిపారు. ఆయా కంపెనీలు ఇక్కడి అనుకూలతలను, ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావాలని దిగ్గజ కంపెనీలను కోరుతున్నామని అన్నారు. సులభతర పారిశ్రామిక విధానంతో మద్దతిచ్చేందుకు కట్టుబడి ఉన్నట్లు పేర్కొన్నారు.

దేశ విదేశాల నుంచి పెట్టుబడుల ఆకర్షణలో నెంబర్ వన్‌గా ఉన్నామని చెప్పారు. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దావోస్ వేదికగా రూ. 1.8 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. విభిన్న రంగాల్లో 50 వేల ఉద్యోగాలు రానున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. లైఫ్ సైన్సెస్‌లో గత ఏడాది రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని అన్నారు. 150కి పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు వచ్చాయన్నారు.ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. గ్రీన్, ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన అన్నారు. పెద్ద పెద్ద కంపెనీలు ఎంవోయూలు చేసుకున్నట్లు చెప్పారు. మరో నాలుగు ఎంఎన్‌సీలకు స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పాతికేళ్లుగా హైదరాబాద్‌కు ఫార్మా, ఐటీ, డిజిటల్, హెల్త్ పవర్ హౌస్‌గా పేరు ఉందని ఆయన అన్నారు. ఏఐ హెల్త్ కేర్ సమ్మిట్‌ను గత ఏడాది విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు.

సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న 'కన్నప్ప' సాంగ్ 'శివా శివా శంకరా'



మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి రీసెంట్‌గా వచ్చిన 'శివా శివా శంకరా' అనే పాట సోషల్ మీడియాలో చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఈ శివరాత్రికి అన్ని చోట్లా ఈ పాటే మార్మోగిపోయేలా ఉంది. ఇప్పటికే ఈ పాట సోషల్ మీడియాలో ఎన్నో రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ఈ పాటను 80 మిలియన్ల (8 కోట్ల) మంది వీక్షించారు. ఇక ఇన్‌స్టాగ్రాంలో రెండు లక్షలకు పైగా రీల్స్ చేశారు.అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఈ పాట ఆకట్టుకుంది. పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఈ ట్రెండ్‌లో చేరి రీల్స్‌తో తమ భక్తిని చాటుకుంటున్నారు. ఇక సోషల్ మీడియా మొత్తం శివ నామస్మరణే కనిపిస్తోంది. అంతటా శివా శివా శంకరా' అనే పాటే వినిపిస్తోంది.మహా శివరాత్రి సందర్భంగా ఈ పాట మరింతగా ట్రెండ్ అవుతోంది. ఈ పాట అద్భుతమైన విజయం సాధించడం గురించి నటుడు-నిర్మాత మంచు విష్ణు మాట్లాడుతూ... "శివా శివా శంకరా పాటకు వచ్చిన అద్భుతమైన స్పందన చూసి మేం చాలా సంతోషిస్తున్నాం. ప్రజలు దానిని స్వీకరించిన విధానం, రీల్స్ చేస్తూ తమ తమ భక్తిని ప్రదర్శిస్తుండటం ఆనందంగా ఉంది. ఇంతలా ఈ పాట ట్రెండ్ అవుతుందని మేం ఊహించలేదు. శివరాత్రి వస్తున్నందున ఈ పాట మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందని అర్థమవుతోంది" అని అన్నారు.ఈ చిత్రంలో మంచు విష్ణు కన్నప్ప పాత్రను పోషిస్తుండగా... రుద్రుడిగా ప్రభాస్, మహా శివుడిగా అక్షయ్ కుమార్ కనిపించబోతున్నారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఈ మూవీకి ముఖేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. ఈ మూవీ ఏప్రిల్ 25న గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది.

అదిరిపోయే ఎంటర్‌టైన్మెంట్‌తో 'మ్యాడ్ స్క్వేర్' టీజర్

2023లో వచ్చిన 'మ్యాడ్' మూవీకి సీక్వెల్‌గా వస్తున్న 'మ్యాడ్ స్క్వేర్' టీజర్ తాజాగా విడుదలైంది. జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్, రామ్ నితిన్, సంగీత్ శోభన్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలే ఉన్నాయి. దీనికి కారణం 'మ్యాడ్' చిత్రం సూపర్ హిట్ కావడమే.మార్చి 29న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలను మొదలుపెట్టారు. అందులో భాగంగా తాజాగా టీజర్‌ను రిలీజ్ చేశారు. ముగ్గురు హీరోలు మరోసారి తమ కామెడీతో కితకితలు పెట్టారు. మొత్తంగా టీజర్ కామెడీ, ఎంటర్‌టైన్మెంట్‌తో అదిరిపోయింది.కళ్యాణ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో బాణీలు అందిస్తున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

నేను లింగ వివక్షను ఎదుర్కొన్నా : జ్యోతిక

ప్రముఖ నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగుతో పాటు తమిళం హిందీ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మాస్, ఠాగూర్, షాక్ వంటి సినిమాల్లో నటించి సూపర్ హిట్లు అందుకుంది. తమిళ హీరో సూర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ భామ ఆ తర్వాత చెన్నైకి షిఫ్ట్ అయ్యింది. అయితే దాదాపు 26 ఏండ్ల తర్వాత మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జ్యోతిక. ఇప్పటికే రాజ్ కుమార్ రావు నటించిన శ్రీకాంత్ సినిమాతో పాటు షైతాన్ సినిమాలో హీరోయిన్‌గా నటించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది జ్యోతిక. తాజాగా ఒక ప్రమోషన్‌లో మాట్లాడుతూ.. తాను కూడా లింగ వివక్షను ఎదుర్కొన్నట్లు తెలిపింది. లింగ వివక్ష అనేది ప్రస్తుతం రోజువారిలో జరిగే ఒక విషయంగా మారిపోయింది. నేను సూర్యను పెళ్లి చేసుకున్నా కూడా సమాజంలో ఇప్పటికి లింగ వివక్షను ఫేస్ చేస్తూనే ఉన్న. నేను ఎప్పుడైన ఇంటర్వ్యూలలో సూర్యని పెళ్ళి చేసుకున్నందుకు అదృష్టవంతురాలిని అని చెబితే.. ప్రజలు సూర్య చాలా మంచి వాడు అంటారు. అదే విషయంలో సూర్య నన్ను పెళ్లి చేసుకుని అతడు సంతోషంగా ఉన్నాడని చెబితే.. సూర్య ఎంత మంచి వాడు భార్య గురించి ఇంతలా ఆలోచిస్తున్నాడు అంటారు. ఇందులో నేను ఎక్కడ కనిపించను. ఎందుకంటే సమాజం అలా చిత్రీకరిస్తుంది. చివరికి వస్తువుల విషయంలో కూడా మేము లింగ వివక్షను ఎదుర్కొంటాం. నేను ఒక కారు లేదా ఇంకా ఏదైన వస్తువు కొన్నప్పటికి దాని ఫీచర్లు చూడాల్సింది వేరొకరు అనే ధోరణి ఉంది. ఎందుకంటే ఆడవా ళ్లు బాగా నిర్ణయాలు తీసుకోలేరు అనే చిన్నచూపు ఉంటుంది. కొన్నిసార్లు అయితే ఇది మా గుర్తింపుకి కూడా సంక్షోభం కలిగించే స్థాయికి చేరుకుంటుందని ఆమె పంచుకుంది.



ఇంగ్లీష్ లో టాక్సిక్ ?

భారీ సాహసానికి రెడీ అయిన యష్

కెజిఎఫ్ ఫ్రాంచైజ్ సినిమాలతో పాన్ ఇండియా లెవెల్ లో అశేషమైన గుర్తింపు తెచ్చుకున్నాడు యష్. కెజిఎఫ్2 తర్వాత నెక్స్ట్ సినిమా ఎవరితో చేయాలా అని ఎంతో ఆలోచించి గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో ఓ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్ పేరుతో రూపొందుతున్న ఈ సినిమాను కె. వెంకట్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నాడు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా ఇండియన్ భాషలతో పాటూ ఇంగ్లీష్ లో కూడా సమాంతరంగా షూట్ చేస్తున్నారు. ఇలా ఇంగ్లీష్ లో షూట్ చేస్తున్న ఫస్ట్ ఇండియన్ ఫిల్మ్ గా టాక్సిక్ రికార్డుల్లోకెక్కింది. టాక్సిక్ కు సంబంధించిన షూటింగ్ కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సమాంతరంగా జరుగుతుంది. టాక్సిక్ అన్ని భాషల ఆడియన్స్ ఆస్వాదించేలా తెరకెక్కుతుందని, అందుకే కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో సినిమాను రూపొందిస్తున్నామని, ఈ సినిమా అన్ని సరిహద్దుల్ని చెరిపేస్తుందని, అన్ని భాషల, సాంస్కృతిక ప్రపంచాన్ని కలిపేలా తమ సినిమా ఉంటుందని చెప్తున్న గీతూ మోహన్‌దాస్ ఈ సినిమాతో చాలా పెద్ద రిస్కే చేస్తుంది. అయితే టాక్సిక్ ను స్పెషల్ గా ఇంగ్లీష్ లో కూడా తీయడం వల్ల కలిగే ఉపయోగమేంటనేది ఎవరికీ అర్థం కావడం లేదు. మూవీలో ఒరిజినల్ కంటెంట్ బావుంటే సినిమా ఏ భాషలో ఉన్నా ఆడియన్స్ తమ భాషలోని సబ్ టైటిల్స్ తో ఆ సినిమాను చూసేస్తారు. అలా కాకుండా ముందుగానే టాక్సిక్ కు ఇంగ్లీష్ వెర్షన్ తెరకెక్కించడం వెనుక డైరెక్టర్ గీతూ ఆంతర్యం ఏంటన్నది అర్థం కావడం లేదు. టాప్ లో మజాకా దీని వల్ల బడ్జెట్ భారీగా పెరగడం, ఆర్టిస్టుల డేట్స్ ఎక్కువ అవసరమవడం ఖాయం. రాజమౌళి అంతటి డైరెక్టరే తన సినిమాను పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేసి హాలీవుడ్ వెర్షన్ కు సబ్ టైటిల్స్ తో సరిపెట్టాడు. అలాంటిది యష్, గీతూ మాత్రం టాక్సిక్ విషయంలో ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారనేది అర్థమవడం లేదు. ఇంటర్నేషనల్ లెవెల్ లో క్రేజ్ పెంచుకుందామనుకున్నారు అంటే దానికి హాలీవుడ్ వెర్షన్ పన్లేదు, జస్ట్ సినిమాను ఇంగ్లీష్ లో డబ్ చేసి మంచి రిలీజ్ ప్లాన్ చేసుకుంటే సరిపోతుంది. ఇవన్నీ చూస్తుంటే కెజిఎఫ్ తో వచ్చిన ఇమేజ్ ను నిలబెట్టుకోవాలని చూస్తున్న యష్ కు టాక్సిక్ సినిమా రిలీజ్ నాటికి ఒత్తిడిని పెంచడం ఖాయమనిపిస్తుంది. ఈ సినిమాలో నయనతార కీలక పాత్ర చేస్తుండగా, బాలీవుడ్ భామ కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది.

కాన్ఫిడెంట్ గా బేబీ..!

షార్ట్ ఫిలిమ్స్ యూట్యూబ్ సీరీస్ లు చేసి ప్రేక్షకులకు దగ్గరైన వైష్ణవి చైతన్య బేబీ సినిమాతో సిల్వర్ స్క్రీన్ పై తన సత్తా చాటింది. ఇంతకుముందు సినిమాల్లో చిన్నా చితకా పాత్రలు చేసిన ఈ అమ్మడు బేబీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. తెలుగు అమ్మాయి హీరోయిన్ గా తొలి సినిమాతో ఈ రేంజ్ సక్సెస్ అందుకోవడం మిగతా వారికి ఎంకరేజింగ్ గా ఉంటుందని అనిపించింది. ఐతే బేబీ తర్వాత వైష్ణవి కెరీర్ మాత్రం ఆశించిన విధంగా లేదని చెప్పొచ్చు. బేబీ హిట్ తో ఐదారు సినిమాల ఛాన్స్ లు వస్తాయని ఊహించగా ఆ రేంజ్ రాలేదు. మరోపక్క చేసిన లవ్ మీ సినిమా కూడా డిజాస్టర్ అయ్యింది. దాని వల్ల బేబీ వల్ల వచ్చిన క్రేజ్ కన్నా లవ్ మీ ఫ్లాప్ వల్ల వచ్చిన బ్యాడ్ టాక్ వైష్ణవి చైతన్య కెరీర్ మీద పడింది. ఐతే ప్రస్తుతం అమ్మడు సిద్ధు జొన్నలగడ్డతో జాక్ సినిమా చేస్తుంది. ఈ సినిమా విషయంలో అమ్మడు చాలా కాన్ఫిడెంట్ గా ఉంది. జాక్ సినిమా టీజర్ తోనే సినిమా ఎలా ఉంటుందో శాంపిల్ చూపించారు. ఐతే లవ్ మీ ఇచ్చిన షాక్ వల్ల బేబీ వైష్ణవి కెరీర్ ఇప్పుడు సిద్ధు జాక్ మీద ఆధారపడి ఉంది. ఆ సినిమా సక్సెస్ అయితేనే అమ్మడికి మరిన్ని ఛాన్స్ లు వస్తాయి. ఒకవేళ అది తేడా కొడితే మాత్రం కెరీర్ రిస్క్ లో పడినట్టే అవుతుంది. ఐతే వైష్ణవి చైతన్య మాత్రం జాక్ సినిమా మీద చాలా నమ్మకంగా ఉంది. టిల్లు స్క్వేర్ తో సూపర్ హిట్ సెన్సేషన్ అనిపించుకున్న సిద్ధు నుంచి నెక్స్ట్ వస్తున్న సినిమా జాక్ కాబట్టి ఆ సినిమాను కూడా టిల్లు ఫ్యాన్స్ ఎంజాయ్ చేసేలానే తెరకెక్కిస్తున్నారని తెలుస్తుంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ జాక్ సినిమా ఈ సమ్మర్ కి రిలీజ్ అవుతుంది. భాస్కర్ సినిమా అంటే మినిమం గ్యారెంటీ అన్నట్టుగా ఉంటుంది. మరి జాక్ తో వైష్ణవి కోరుకుంటున్న హిట్ దక్కుతుందా లేదా అన్నది చూడాలి. బేబీతో వచ్చిన క్రేజ్ తో ఎలాంటి సినిమా పడితే అలాంటి సినిమా ఓకే చేయకుండా బేబీ వైష్ణవి ఆచి తూచి అడుగులు వేస్తుంది. ఐతే అమ్మడి కెరీర్ లో మరో హిట్ పడితేనే కానీ వరుస అవకాశాలు వస్తాయని చెప్పొచ్చు.

హీరోయిన్ మాధవీలతపై కేసు నమోదు

సినీ నటి మాధవీలత, తాడిపత్రి టీడీపీ నేత, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య వివాదం ముదురుతోంది. మాధవీలత ఫిర్యాదు మేరకు సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు జేసీపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా, మాధవీలతపై తాడిపత్రి పోలీసులు కేసు నమోదు చేశారు. తనను కించ పరిచే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ టీడీపీ నాయకురాలు, ఏపీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ... మాధవీలతపై తాడిపత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు సెక్షన్ 353 కింద మాధవీలతపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఒకానొక సమయంలో మాధవీలతకు జేసీ క్షమాపణలు కూడా చెప్పారు. ఆవేశంలో తాను తప్పుగా మాట్లాడానని, తనను క్షమించాలని కోరారు. అయినప్పటికీ మాధవీలత తగ్గలేదు. ఈ క్రమంలోనే జేసీపై సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పుడు మాధవీలతపై తాడిపత్రిలో కేసు నమోదయింది.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా

పకడ్బందీ ఏర్పాట్లతో ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలి

కాపీయింగ్, మాల్ ప్రాక్టీస్ లాంటివి జరగకూడదు - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు, ప్రతినిధి ఫిబ్రవరి 25:- (రిపబ్లిక్ న్యూస్) కర్నూలు నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా, ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మార్చి నెల 17 నుండి 31 వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు, మార్చి 17 నుండి 28 వరకు జరిగే పదవ తరగతి ఓపెన్ పరీక్షలకు, మార్చి 3 నుండి మార్చి 15 వ తేది వరకు జరిగే ఇంటర్మీడియేట్ ఓపెన్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని, పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదని పరీక్షల నిర్వహణకు తగు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.. కర్నూలు జిల్లాకు సంబంధించి అన్నిటికీ కలిపి 172 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 40,776 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. గత రెండు మూడు సంవత్సరాలలో జరిగిన ఇన్సిడెంట్లను దృష్టిలో పెట్టుకొని సమస్యాత్మకంగా గుర్తించిన సెంటర్ల వివరాల లిస్టును పోలీసు అధికారులకు, తహసిల్దార్లకు ఇవ్వాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ఏర్పాటుకు సంబంధించిన ప్రొసీడింగ్ లు ఇచ్చేందుకు డిఆర్ఓ తో కో అర్డినేట్ చేసుకోవాలని కలెక్టర్ డిఈఓ ను ఆదేశించారు.. ప్రతి పరీక్ష కేంద్రం దగ్గర 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ దగర ఆర్మ్డ్ గార్డ్స్ ని ఏర్పాటు చేయాలని, పేపర్ డిస్ట్రిబ్యూషన్ కి ఎస్కార్ట్ తో వెళ్లాలని, పరీక్ష కేంద్రాల పరిధిలో ఉన్న జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్ పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సౌకర్యం ఉండాలని, పరీక్షా కేంద్రంలో త్రాగు నీటి వసతి కల్పించాలని, విద్యార్థులకు

ఎటువంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సరైన సమయానికి చేరుకునేందుకు అవసరమైన బస్సు సదుపాయాలు కల్పించాలని, రవాణా విషయంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల దగ్గర మెడికల్ స్టాఫ్ తో పాటు, ఓఆర్ఎస్, మెడికల్ కిట్లు ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్య, ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. ప్రశ్నపత్రం లీక్‌లు కి సంబంధించి ఎలాంటి వదంతులు వచ్చినా వెంటనే కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారికి తెలియజేయాలని కలెక్టర్ సమాచార శాఖ అధికారులను ఆదేశించారు.. 10వ తరగతి పరీక్షలలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు కేటాయించిన విధులను బాధ్యతతో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు సంబంధించి పరీక్షల నిర్వహణకు 172 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అందులో 40,776 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. సమస్యాత్మకంగా ఉన్న పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం వారు సీసీ కెమెరాలు ఇవ్వడం జరిగిందని వాటిని కూడా ఏర్పాటు చేస్తామన్నారు.

సమీక్షలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓంకారంలో ప్రారంభమైన

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమైన

ఆది దంపతులు

మంగళ స్నానమాచరించిన

సిద్దేశ్వరుడు, ఉమాదేవి అమ్మవారు

బండి ఆత్మకూరులో వైభవంగా

ఆదిదంపతుల గ్రామోత్సవం



ప్రత్యేక అలంకరణలో స్వామీ అమ్మవారి దృశ్యాలు

మంగళ స్నానమాచరించిన స్వామి,అమ్మవారి ఉత్సవ మూర్తులు

బండి ఆత్మకూరు, ఫిబ్రవరి 25, (రిపబ్లిక్ న్యూస్):- నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగ ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణాధికారి నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు మల్లికార్జునరావు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలు ప్రారంభింపజేశారు. కాగా పూర్వీకుల నుండి వస్తున్న సాంప్రదాయం ప్రకారం బండి ఆత్మకూరులోని మార్కండేయ స్వామి ఆలయంలో ఉన్న ఉత్సవమూర్తులను మేళ, తాళాలు మంగళ వాయిద్యాల మధ్య బండి ఆత్మకూరులో గ్రామోత్సవం జరుపుకొని

మహాశివరాత్రి రోజున ఓంకార క్షేత్రానికి చేరుకోవడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే సిద్దేశ్వర స్వామి, ఉమాదేవి అమ్మవారిని ఇక్కడే అర్చకులు పెళ్లి కుమారుడు, పెళ్లి కుమార్తెగా స్వామి అమ్మవారిని సిద్ధం చేసి గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా మంగళవారం అర్చకులు చక్రపాణి వేదమంత్రోచ్ఛారణలతో పాలు, గంధం, కుంకుమ, పసుపు వంటి సుగంధ ద్రవ్యాలతో మంగళ స్నానం చేయించి పెళ్లి కుమారుడుగా సిద్దేశ్వర స్వామి, పెళ్లి కుమార్తెగా ఉమాదేవి అమ్మవారిని అలంకరించారు. ఆది దంపతుల కళ్యాణ

మహోత్సవ ఘట్టం చూసేందుకు గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తర్వాత గ్రామ పెద్దలు నూతన వధూవరులైన సిద్దేశ్వర స్వామి, ఉమాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకి ఎక్కించి మేళ, తాళాలు మంగళ వాయిద్యాల మధ్య బండి ఆత్మకూరులో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను మహాశివరాత్రి తెల్లవారుజామున పల్లకిలో మోసుకుంటూ ఎరుకల కాలనీ సింగవరం సోమయాజుల పల్లె గ్రామాల్లో గ్రామోత్సవం జరుపుకొని ఓంకార క్షేత్రానికి చేరుతారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై జగన్మోహన్ పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు.

శ్రీశైలం బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

శ్రీశైలం ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) పాగాలంకరణ కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి పలు సూచనలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా , నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ నంద్యాల జిల్లా శ్రీశైలం నందు జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రేపు జరగనున్న ముఖ్యమైన పాగాలంకరణ కార్యక్రమానికి కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు.పాగాలంకరణలో రాజకీయ నాయకులు, పుర ప్రముఖులు, భక్తులు, ప్రజలు రానున్న సందర్భంగా

కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రేక్షకులు కూర్చునే ప్రదేశాలను మరియు ప్రేక్షకులు వచ్చు ప్రదేశాలలో వెళ్ళు ప్రదేశాలలో ఎలాంటి తొక్కిసలాటకు, అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ,భక్తులు కూర్చునేందుకుకు అన్ని సదుపాయాలు కల్పించాలి. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించిన నంద్యాల జిల్లా ఇంచార్జి ఎస్పీ విక్రాంత్ పాటిల్ అనంతరం స్వామి అమ్మవార్ల గజవాహన సేవలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి కరపత్రాన్ని గవర్నర్‌తో చదివించారు

అబద్దాలు చెప్పి ప్రజలను మోసం చేశారు

కనీసం బడ్జెట్ అయినా ప్రజల ఆశలకు అనగుణంగా ఉండాలి

మీడియా సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల

అమరావతి ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్) శాసనసభ బ్జడెట్ సమావేశాల్లో ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం పూర్తిగా సత్యదూరమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.. ప్రజల అంచనాలకు భిన్నంగా 30 మోసాలు, 60 అబద్ధాలు అనే సామెతను తలపించిందని విమర్శించారు. మంగళవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. గవర్నర్‌తో అబద్దాలు చెప్పించారని.. కూటమి కరపత్రాన్ని చదివించారని మండిపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించడం తప్ప.. మేనిఫెస్టో హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన ఎక్కడా లేదని అన్నారు. అందుకే ఈ నెల 28వ తేదీన ప్రవేశపెట్టే బడ్జెట్ ప్రజల ఆశయాలకు అద్దంపట్టేలా ఉండాలని,.. సూపర్ సిక్స్ హామీలను ఈ ఏడాది నుంచే అమలు చేసేలా నిధులు కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేయాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. 8 నెలలు దాటినా ఇచ్చిన హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఇంకా ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పథకాలపై క్లారిటీ లేనే లేదని చెప్పారు. జాబ్ క్యాలెండర్ లాంటి మిగతా హామీలపై అసలు ప్రస్తావనే లేదని వైఎస్ షర్మిల అన్నారు. రాష్ట్ర పునర్ నిర్మాణం అంటూ కాలయాపన తప్పా.. పథకాలను అమలు చేస్తారని ఎదురుచూస్తున్న ప్రజలకు.. గవర్నర్ ప్రసంగం తీవ్ర నిరాశను మిగిల్చిందని అన్నారు. జలయజ్ఞం కింద చేపట్టిన దాదాపు 30 ప్రాజెక్టులు దశాబ్ద కాలంగా మూలుగుతుంటే .. వాటిని పూర్తి చేసే చిత్తశుద్ధి కూడా కూటమి ప్రభుత్వానికి లేదని చెప్పారు. రూ.3వేల నిరుద్యోగ భృతి కోసం 50 లక్షల మంది యువత? 84 లక్షల మంది విద్యార్థులు తల్లికి వందనం పథకం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఎకరానికి రూ.20 వేలు ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం కోసం 54 లక్షల మంది రైతులు.. ఉచిత ప్రయాణం, నెలకు రూ.1500 ఇచ్చే మహాశక్తి పథకం కోసం కోటి మంది మహిళలకు ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. పేదవాళ్లకు సొంత ఇంటి కోసం చేపట్టిన టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు అందించడం లేదని చెప్పుకొచ్చారు.

భర్త పుణ్యస్నానం కోసం భార్య విన్యాసం

వీడియో కాల్ చేసి... సంగమంలో ఫోన్ ముంచిన మహిళ



ప్రయాగ్‌రాజ్, ఫిబ్రవరి 25 (రిపబ్లిక్ న్యూస్):ప్రయాగ్‌రాజ్‌లో అత్యంత వైభవోపేతంగా కొనసాగుతోన్న కుంభమేళా తుది దశకు చేరుకున్న వేళ..ఓ విచిత్ర ఘటన చోటు చేసుకుంది. నేటితో ముగియనున్న ఆధ్యాత్మిక వేడుకకు దేశ విదేశాల నుంచి కోట్లాది మంది తరలి వచ్చి పవిత్రస్నానాలు ఆచరిస్తున్నారు. కన్నుల పండువగా కొనసాగుతోన్న ఈ కార్యక్రమానికి స్వయంగా హాజరుకాలేకపోయిన తమ వారి కోసం పలువురు తమ సృజనాత్మకతకు పదును పెడుతూ చేస్తోన్న వినూత్న చర్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారుతున్నాయి. ఇటీవల కొందరు తమ కుటుంబ సభ్యుల ఫొటోలను పవిత్ర సంగమంలో ముంచగా.. మరికొందరు తమవారి పేర్లను చెబుతూ పుణ్యస్నానాలు చేయిస్తున్నారు. తాజాగా ఓ మహిళ చేసిన అసాధారణ చర్యకు సంబంధించిన వీడియో వైరల్ అయింది. మహా కుంభమేళాకు వెళ్లిన ఓ మహిళ అక్కడి నుంచి తన భర్తకు వీడియో కాల్ చేశారు. ఆ తర్వాత ఫోన్‌ను పలుమార్లు నీటిలో ముంచి తీస్తున్న దృశ్యాలు ఈ వీడియోలో రికార్డయ్యాయి. తద్వారా తన భర్తకు పవిత్ర సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన అనుభవాన్ని మిగిల్చేందుకు ప్రయత్నించిన ఆ మహిళ ఆలోచన పట్ల నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కొందరు ఆమె చర్య వెనుక వున్న తర్కాన్ని ప్రశ్నిస్తుండగా.. ఇంకొందరు ఫోన్ నీటిలోకి జారిపోయి ఉంటే..! అని సరదా కామెంట్లు పెట్టారు. ఇంకొందరైతే ఈ వేడుకకు వెళ్లలేని ఫ్రెండ్స్‌ను ట్యాగ్ చేసి.. ఇదే పద్ధతి ప్రయత్నించాలంటూ సరదాగా సూచిస్తున్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com